జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 26 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 261 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఢిల్లీ కాలుష్యంపై కేంద్రం సీరియస్

**కాలుష్య కారక వాహనాలపై చర్యకు ఆదేశం**

**న్యూఢిల్లీ,నవంబర్25(ప్రజాజ్యోతి):** దేశ రాజధానిలో కాలుష్య తీవ్రత దృష్ట్యా ప్రధానమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. నగరంలో కాలుష్యానికి కారణమయ్యే వాహానాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించింది. ఇదే సమయంలో విద్యుత్ వాహనాలను విస్తృతపరిచే చర్యలు

మిగతా1 2లో..

## బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

**సర్ ప్రక్రియపై కేంద్రానికి మమత హెచ్చరికలు**

**కోల్‌కతా,నవంబర్25(ప్రజాజ్యోతి):** బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఫలితంగానే ఎన్డీయే విజయం సాధించిందని, బీజేపీ 'గేమ్'ను అర్థం చేసుకోవడంలో విపక్షాలు

మిగతా 2లో..



# మోగిన స్థానిక ఎన్నికల నగారా




**మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ**

**డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్**

**వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి**



**హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి):** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళ వారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్

మిగతా 12లో..

# సంకల్పం సిద్ధించింది

**భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య**

**రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి**

- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల గాయాలు మానిపోయాయి
- దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- వైభవంగా అయోధ రామాలయ ధ్వజారోహణం
- 22 అడుగుల కాషాయ జెండా ఆవిష్కరణ

**అయోధ్య,నవంబర్25(ప్రజాజ్యోతి):** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం

మిగతా 2లో..


## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

**ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం**

**హైదరాబాద్, నవంబర్25(ప్రజాజ్యోతి):** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో

మిగతా 2లో..

# జీహెచ్ఎంసీ పరిధి మరింత విస్తరణ



**ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం**

- మొత్తం 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలోకి..
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్‌లో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్‌లో కీలక నిర్ణయాలు

**హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి):** జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావు లు మీడియాకు వెల్లడించారు.

మిగతా 2లో..

# జీహెచ్ఎంసీ సమావేశంలో గందరగోళం

- వందేమాతరం గీతానికి అవమానం
- సీట్లలోంచి లేవని.. మజ్లిస్ కార్పొరేటర్లు
- బీజేపీ అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు
- జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో గలాభా
- కౌన్సిలర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్
- ఏకవచన సంబోధన ఏంటంటూ ప్రశ్న



**హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళ వారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం

మిగతా 12లో..

## ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్‌గా బీహార్

**రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాల కల్పన**

**నితీశ్ తొలి కేబినేట్‌లో కీలక నిర్ణయాలు**

**పాట్నా,నవంబర్25(ప్రజాజ్యోతి):** ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్'గా బీహార్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని సిఎం నితీశ్ కుమార్ నిర్ణయించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం

మిగతా 12లో..

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

**వేములవాడ, నవంబర్25(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లును మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు.

మిగతా 12లో..

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు




**హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి):** సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక

మిగతా 12లో..

# సంపాదకీయం

## తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ దానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్దం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్దితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్దతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్దం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం-2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో-46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే-2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే-2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఃుజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పుడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

CHANGE OF NAME

I, GUGULOTHU PANDU (Old Name),R/O 6-49,Elgur Stestion (Bikkojinayak thanda), Sangem Mandal,Warangal Dist, T.S.Here by declare that,I have Changed my name as GUGULOTHU UGENDAR (New Name).

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

న్యూఢిల్లీ,నవంబర్25(ప్రజాజ్యోతి): అమెరికా కరెన్సీ డాలర్ బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. భారత్‌లో కూడా బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నా కూడా రేట్స్‌లో కోత పడింది. దేశంలో మంగళవారం ఉదయం సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,120. నిన్నటి ధరతో పోలిస్తే రూ.463 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.650 మేర తగ్గి రూ.1,14,690కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది.

# జీహెచ్‌ఎంసీ పరిధి మరింత విస్తరణ


మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్‌ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం
కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# సంకల్పం సిద్ధించింది

మొదటిపేజీ తరువాయి..

చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో



ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్‌ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉ ఒడకూడదని, శాంతి.. సంతోషం ఉ ఒడాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)

నాగర్‌కర్నూల్ జిల్లా

Gaz.No.171.25

ఫైల్ నం. G2/1604/25 తేది: 24-11-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

ఫారం.6

ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని బల్మూర్ గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రిజర్వాయర్ యొక్క బండు నిర్మాణ నిమిత్తము బల్మూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ. 52.07 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎంలు 52.07 గుం॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రిజర్వాయర్ యొక్క బండు నిర్మాణ నిమిత్తము భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: బల్మూర్ మండలం: బల్మూర్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం | సర్వే నెం/ ఎస్.డి. నం. | పట్టా/ ఇనాం మొ॥ | భూమి రకము మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కుల గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణాలు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 334 | లావుణి పట్టా | మెట్ట | 3.16 | నిమ్మల చెన్నయ్య తండ్రి పీరస్వామి (1.23) కాట్రాజు పర్వతాలు లింగయ్య (0.20) కాట్రాజు పోశమ్మ భర్త చింతపల్లి కాశన్న (0.13) నిమ్మల పోశమ్మ భర్త కుర్మయ్య (0.10) నిమ్మల బక్కమ్మ భర్త కాయిలు (0.10) పలిగే వెంకటయ్య తండ్రి నారాయణ (0.10) రాయ నాగరాజు తండ్రి వీరయ్య (0.10) | 341 | 333 | 335 | 337 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 237 | లావుణి పట్టా | మెట్ట | 17.24 | బిజ్జ చంద్రమౌళి తండ్రి చెన్నయ్య (3.00) అనంత వెంకట నారాయణ రెడ్డి తండ్రి కిష్టారెడ్డి (4.30) అనంత నారాయణమ్మ భర్త అనంత సుధాకర్ రెడ్డి (3.14) బిజ్జ చెన్నమ్మ భర్త చెన్నయ్య (3.20) ప్రభుత్వ భూమి (1.00) ఇరిగేషన్ శాఖము (వాటర్ బాడీస్) (2.00) | 158 | 414 | 235 | 458 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 235 | పట్టా | తరి | 0.20 | సుచరిత భర్త శ్యాంసుందర్ రెడ్డి (0.20) | K-1 | 237 | 234 | 237 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 234 | పట్టా | తరి | 0.30 | సుచరిత భర్త శ్యాంసుందర్ రెడ్డి (0.30) | K-1 | 233 | 232 | 235 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 5 | 233 | పట్టా | మెట్ట/ తరి | 2.00 | బిజ్జ చంద్రమౌళి తండ్రి చెన్నయ్య (1.00) బిజ్జ రాములు తండ్రి బిజ్జ మహంకాళి (1.00) | 234 | 237 | 232 | 285 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 6 | 232 | పట్టా | మెట్ట/ తరి | 2.13 | చాకలి గుర్తి జంగయ్య తండ్రి సలేశ్వరం (0.20) పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (0.37) పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.05) పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య (0.06) దుర్గి చెంద్రమ్మ భర్త చిన్న లక్ష్మయ్య (0.02) దుర్గి చిన్నమ్మ భర్త బక్కయ్య (0.03) దుర్గి తిరుపతయ్య తండ్రి సాలెయ్య (0.02) పగడాల లక్ష్మి భర్త భాస్కర్ (0.05) పగడాల తిరుపతి తండ్రి బాలయ్య (0.01) పగడాల కృష్ణయ్య తండ్రి బాలయ్య (0.02) పగడాల సందీప్ తండ్రి బాలయ్య (0.02) దుర్గి మణెమ్మ భర్త దుర్గి సలేశ్వరం (0.01) దుర్గి ఖాసీం తండ్రి దుర్గి బరయ్య (0.05) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) | K-1 | 231 | 230 | 233 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 7 | 231 | పట్టా | తరి | 0.36 | పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (0.26) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.10) | 232 | 237 | 230 | 233 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 8 | 230 | పట్టా | తరి | 1.29 | చాకలి గుర్తి జంగయ్య తండ్రి సలేశ్వరం (0.01) పగడాల లింగయ్య తండ్రి ఈదన్న (1.01) పగుడాల నిరంజనమ్మ భర్త బాలస్వామి (0.03) పగుడాల రాములు తండ్రి బాల్ లింగయ్య (0.03) దుర్గి చెంద్రమ్మ భర్త చిన్న లక్ష్మయ్య (0.01) దుర్గి చిన్నమ్మ భర్త బక్కయ్య (0.02) దుర్గి తిరుపతయ్య తండ్రి సాలెయ్య (0.01) పగడాల లక్ష్మి భర్త భాస్కర్ (0.02) పగడాల తిరుపతి తండ్రి బాలయ్య (0.01) పగడాల కృష్ణయ్య తండ్రి బాలయ్య (0.02) పగడాల సందీప్ తండ్రి బాలయ్య (0.02) దుర్గి మణెమ్మ భర్త దుర్గి సలేశ్వరం (0.01) దుర్గి ఖాసీం తండ్రి దుర్గి బరయ్య (0.05) గుజ్జాల వెంకటయ్య తండ్రి బాలయ్య (0.04) గుజ్జాల వెంకటయ్య తండ్రి పాపయ్య (0.04) | K-1 | 237 | 228 | 232 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 9 | 220 | లావుణి పట్టా | మెట్ట | 2.39 | మేడం చంద్రయ్య తండ్రి బాలయ్య (0.39) ప్రభుత్వ భూమి (2.00) | - | - | - | - | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 10 | 227 | పట్టా | తరి | 1.34 | టి. శేఖర్ చారి తండ్రి పాపయ్య (1.34) | 226 | 228 | 223 | K-1 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 11 | 226 | పట్టా | తరి | 0.21 | తోడుగంటి శ్రీధరాచారి తండ్రి పాపయ్య (0.10) టి. శేఖర్ చారి తండ్రి పాపయ్య (0.11) | 225 /3 | 227 | 223 | 173 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 12 | 221 | సీలింగ్ పట్టా | మెట్ట | 11.00 | పదిగె ముత్యాలమ్మ భర్త రాజు (1.00) మేడం బాలస్వామి తండ్రి చంద్రయ్య (2.00) కనమోని నాగమ్మ భర్త చిన్న బాలయ్య (1.00) పదిగె కుర్మయ్య తండ్రి బాలయ్య (1.00) మన్నె భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (1.00) కనమోని సుల్తానమ్మ భర్త వెంకటేశ్వర్లు (1.00) పంజుగుల శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు 91.00) మేడవు భాగ్యమ్మ భర్త మల్లేష్ (3.00) | 220 | 222 | VB | 224 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 13 | 229 | సీలింగ్ పట్టా | మెట్ట | 3.02 | బొజ్జ వకులాదేవి భర్త దామోదర్ రెడ్డి నిమ్మల వెంకటమ్మ భర్త బక్కయ్య వలువాయి సైదమ్మ భర్త వెంకటయ్య కట్రాజు మల్లయ్య తండ్రి ఎల్లయ్య కట్రాజు నాయనిపెల్లి తండ్రి లింగయ్య నిమ్మల మల్లయ్య తండ్రి బక్కయ్య ప్రభుత్వ భూమి | 228 | 229 | 223 | 230 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 14 | 219 | పట్టా | మెట్ట | 1.07 | కాగుల ఎల్లమ్మ భర్త మల్లయ్య (0.01) కానమోని బాలస్వామి తండ్రి లింగయ్య (0.01) బొజ్జ వకులాదేవి భర్త దామోదర్‌రెడ్డి (0.05) చిన్న బాలయ్య తండ్రి లింగయ్య (0.10) కనమోని నాగమ్మ భర్త చిన్న బాలయ్య (0.15) మండుల అలివేల భర్త చంద్రయ్య (0.05) మన్నె భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (0.10) | 217 | 221 | 220 | 218 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 15 | 222 | సీలింగ్ పట్టా | మెట్ట | 1.39 | జర్పుల సీలాబాయి భర్త నిర్మయ్య యం.శ్రీకాంత్ తండ్రి వెంకటయ్య నిమ్మల రాజమ్మ భర్త పెద్ద బాలస్వామి నిమ్మల బక్కయ్య తండ్రి ఎల్లయ్య పంజుగుల జంగమ్మ భర్త బాల్ చంద్రయ్య మేడం నిరంజనమ్మ భర్త చంద్రయ్య అంబోతు చందులాల్ తండ్రి లక్ష్మణ్ నిమ్మల శ్రీను తండ్రి పెద్ద బాలస్వామి ప్రభుత్వ భూమి | 221 | 229 | 244 | 223 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 16 | 311 | సీలింగ్ పట్టా | మెట్ట | 0.17 | లావుర్య తండ్రి దీప్లా (0.02) ఇస్లావత్ నిరంజన్ తండ్రి ధర్మా (0.02) రామవత్ లక్ష్మణ్ తండ్రి దీప్లా (0.03) రాత్లవత్ జ్యోతి భర్త గోబ్రియా (0.05) మేఘవత్ లక్పతి తండ్రి రాములు (0.04) మేగావత్ తిరుపతమ్మ భర్త హరిలాల్ (0.01) | 310 | 312 /1 | 313 | 338 | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | మొత్తము | | 52.07 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-1 నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూ సేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-1, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షంలో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉపకలెక్టర్ కార్యాలయము, యూనిట్-1 నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల శాఖ జి.ఓ.ఎంఎస్.నం. 41, తేది: 11.11.2025 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-2 మరియు అధ్యాయము-3 అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడం జరిగినది.

ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్.

జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO.879/LA/PP/Advt/Pub/2025-26


## ఢిల్లీ కాలుష్యంపై కేంద్రం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

ముమ్మరం చేయాలని సూచించినట్లు తెలిసింది. ఢిల్లీలో వాయునాణ్యత మరింత క్షీణిస్తోన్న వేళ ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఇంకా 37శాతం పాత వాహనాలు ఉన్న విషయాన్ని ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈవీ వాహనాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సబ్సిడీలతోపాటు ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పెట్రోల్, డీజిల్ వాహనాలను గణనీయంగా తగ్గించాలని ఆదేశించినట్లు సమాచారం.

# బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

మొదటిపేజీ తరువాయి..

విఫలమయ్యాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా బనగావ్ లో మంగళవారంనాడు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బెంగాల్‌లో బీజేపీ గేమ్‌లు చెల్లవని అన్నారు. 'బిహార్‌లో ఎన్నికలు జరిగాయి. పాపం..అక్కడి ప్రతిపక్ష నాయకులు బీజేపీ గేమ్‌ను గ్రహించలేకపోయారు. కానీ మాకు వాళ్ల గేమ్‌లు ఏమిటో బాగా తెలుసు. వాళ్ల ఆటలు బెంగాల్‌లో ఎంతమాత్రం సాగవు. బెంగాల్‌ను టచ్ చేయాలని చూస్తే మేము యావద్దేశాన్ని కుదిపేస్తాం' అని సీఎం తీవ్ర స్వరంతో అన్నారు. ఎస్ఐఆర్ పక్రియతో బంగ్లాదేశీ హిందువులకు సమస్యలు సృష్టించాలని అనుకుంటున్నారని, ఎస్ఐఆర్ కారణంగా 35 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లను సృష్టించేందుకు కృత్రిమ మేధస్సును వాడుతున్నారని, ఇది బీజేపీ ప్లాన్ అని ఆరోపించారు. ఎస్ఐఆర్ పక్రియను ఇంత హడావిడిగా చేపట్టడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. హడావిడి వ్యవహారంతో ఓటర్ల జాబితా నుంచి ప్రజలను తప్పించాలని చూస్తే బీజేపీని విడిచిపెట్టేది లేదని అన్నారు. ఇప్పటి ఓటర్ల జాబితాతోనే 2024లో ప్రధాని ఓట్లు సంపాదించారని, ఇప్పుడు అదే ఓటర్లను తప్పిస్తే.. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా తప్పించాలని అన్నారు. తాను ఇక్కడ ఉన్నంత వరకూ ప్రజలను ఓటర్ల జాబితా నుంచి ఎవరూ తప్పించలేరని స్పష్టం చేశారు. దేశంలో చొరబాటుదార్ల ప్రవేశంపై మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఈ విషయంపై తనను ప్రశ్నించాల్సిన పనే లేదని, కేంద్ర ఏజెన్సీలే సరిహద్దులను నిర్వహిస్తున్నాయని అన్నారు. రైల్లు, విమానాలు, సరిహద్దుల భద్రత సెంట్రల్ ఏజెన్సీలే చూసుకుంటాయని, పాస్‌పోర్టులు, కస్టమ్స్, ఎక్సైజ్ జాగ్రత్తలు తీసుకునేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

మొదటిపేజీ తరువాయి..

సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, పాల్గొంటారు.

ప్రజాజ్యోతి



## ఇందిరమ్మ చీరల పంపిణీ



**బేజ్జూర్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** బేజ్జూర్ మండలంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు చీరలు అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో వ్యాసక్తిని అవగాహన శశిర చికిత్సల పక్షోత్సవాలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత

**మంచిర్యాల, 25, నవంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు ఆదేశాను సారం మంచిర్యాల జిల్లాలో వ్యాసక్తిని అవగాహన శశిర చికిత్సల పక్షోత్సవాలను జరుపుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత తెలిపారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వ్యాసక్తిని అవగాహన కార్యక్రమాల కోసం మంగళవారం పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ, ఈనెల 21 నుంచి డిసెంబర్ 4 వరకు అవగాహన, అలాగే శస్త్ర చికిత్సల కార్యక్రమాలను చేపట్టుతున్నట్టు తెలిపారు. ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబం పురుషుల భాగస్వామ్యంతోనే ఈ కల నిజమవుతుందన్నారు. అందువలన పురుషులకు కోత కుట్టు లేని వ్యాసక్తిని ఎన్ఎస్వి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చాలా సులువైనది, సురక్షితమైనదన్నారు. భర్తగా ఇది మీ బాధ్యత కేవలం ఐదు నిమిషాలలో ఈ ఆపరేషన్ చేయబడుతుందని, ఈ కార్యక్రమం పైన అపోహలు వీడాలని, ఈ ఆపరేషన్ వలన శరీర పట్టుత్వానికి గాని దాంపత్య జీవితానికి గాని ఎలాంటి ఆటంకం రాదని తెలిపారు. కావున అర్హులైన దంపతులు మగవారు



వ్యాసక్తమి అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, కాంతారావు, ఎస్ఓ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, పద్మ డిపిహెచ్ఎన్, దామోదర్, రాజేశ్వర్, సుమన్, వసుమతి, సురేందర్, ప్రవళి, భాగ్య, హెచ్ఐవి ఎయిడ్స్ సిబ్బంది రమేష్ లు పాల్గొన్నారు.

## ఆల్ రౌండర్ ప్రతిభతో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన స్లేట్ విద్యార్థి




**జన్నారం, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఆదిలాబాద్ జిల్లాలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడి యంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్ టోర్నీలో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ కు చెందిన విద్యార్థి పవార్ సాయి తేజ అండర్ 17 విభాగంలో బ్యాటింగ్ లోను, బౌలింగ్ లోను, ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీపడుతూ తన నైపుణ్యాను చాటుకొని ఆల్రౌండర్ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందిన విద్యార్థి పవార్ సాయి తేజను చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్స్ శిరీన్ ఖాన్, శ్రీదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నాగేష్, జోష్ణ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలలో ఇదేవిధంగా ఆల్రౌండర్ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# నేటి నుండి శుక్రమౌఢ్యమి - శుభకార్యాలకు బ్రేక్

### 83రోజుల పాటు పెళ్లిళ్లు, శుభకార్యాలు లేక వెలవెల భోనున్న ఫంక్షన్ హాల్స్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25, (ప్రజాజ్యోతి) :** శుక్ర మౌఢ్యమి సమయంలో పెళ్లిళ్లు, శుభకార్యాలకు బ్రేక్ మౌఢ్యమి అంటే శూన్యం లేదా చీకటి అని అర్థం. గురుడు లేదా శుక్రడు సూర్యుడితో కలిసి ఉండే కాలాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో ఆయా ప్రాంతాలను బట్టి మూఢమి లేదా మూఢం అని కూడ అంటారు. దీనిని గురించి స్థానిక జ్యోతీష్యులు, పండితులైన ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ ప్రజాజ్యోతితో మాట్లాడుతూ నవగ్రహాల్లోని గురుడు, శుక్రుడు గమనం చేస్తున్న క్రమంలో సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు అవి తమ కాంతిని కోల్పోవడం ద్వారా చీకటి లేదా మూఢమి సంభవిస్తుంది. ఇంకా వివరంగా చెప్పాలంటే సౌర కుటుంబానికి సూర్యుడు పెద్దగా చెబుతారు. సూర్యుడి శక్తి, కాంతి అనంతం. అలాగే గురుడు, శుక్రుడు ఇవి రెండూ శుభ గ్రహాలు. ఈ శుభ గ్రహాలు మూఢమి సమయంలో తమ తేజస్సును కోల్పోవడం వల్ల చీకటి రోజులుగా భావించి శుభకార్యాలను వాయిదా వేస్తుంటారని ఆయన తెలిపారు. సాధారణంగా శుభకార్యాలు నిర్వహించాలంటే గురు బలం బాగా ఉండాలి. అలాగే సిరిసంపదలు, సంతోషాలకు





శుక్ర బలం ఎక్కువగా ఉండాలి అని చెబుతుంటామనీ అయితే మూఢమి సమయంలో ఈ రెండు గ్రహాలు బలహీనంగా తేజస్సు కోల్పోయి ఉంటాయని కాబట్టి ఈ మౌఢ్యమి సమయంలో ఎలాంటి శుభకార్యాలు నిర్వహించకూడదు అని చెబుతుంటామని ఆచార్య కళ్యాణ్ వివరించారు. నేటి నుంచి శుక్ర మౌఢ్యమి (గురుడు, శుక్రుడు అస్తంగత్వం) ఏర్పడనుంది. ఇది వచ్చే ఏడాది అనగా 2026 ఫిబ్రవరి 17వ తేదీ వరకు ఈ శుక్ర మౌఢ్యమి కొనసాగుతుందని అన్నారు. అంటే సుమారు 83 రోజుల పాటు ఉంటుందని ఆయన సూచించారు. ఈ మూఢమి సమయంలో పెళ్లిచూపులు, నిశ్చితార్థం, వివాహం, ఉపనయనం, నూతన గృహప్రవేశం, ఇంటికి లగ్నం, యజ్ఞాలు, దేవతా విగ్రహ ప్రతిష్ఠలు, వాహనం, ఇల్లు వంటివి కొనడం, బోర్లు వేయించడం, పుట్టువెంట్రుకలు తీయించడం, చెవులు కుట్టించడం, కొత్త వ్యాపారాలు ప్రారంభిం చడం, తీర్థయాత్రలకు వెళ్లడం, కొత్త ప్రయాణాలు ప్రారంభించడం, వంటివి చేయకూడదని కళ్యాణ్ తెలియచేశారు. అలాగే మూఢమి సమయంలో యథాతథంగా జరుపుకునే వాటిలో సీమంతం, నూతన వస్త్రాలంకరణ వంటి వాటికి ఈ మూఢమి వర్తించదు అని అన్నారు. అలాగే కొన్ని అనివార్యమైన, నిత్య కర్మలకు ఈ మూఢమి దోషం వర్తించదని కూడా చెప్పారు. వాటిలో ప్రధానంగా రోజువారీ ప్రయాణాలు, నిత్యపూజ, అభిషేకం, నవగ్రహ శాంతి, సీమంతం, నామకరణం, అన్నప్రాశన వంటి కార్యక్రమాలు, చాతుర్మాస్య వ్రతాలు వంటివి ఈ శుక్ర మౌఢ్యమి రోజుల్లో వచ్చినా కూడా నిరభ్యంతరంగా చేయవచ్చని ఆచార్య కళ్యాణ్ తెలియచేశారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనం!




### పర్యవేక్షణలో జిల్లాస్థాయి అధికారుల నిర్లక్ష్యం-ప్రజల ఆవేదన

**మంచిర్యాలరూరల్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొంతమంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆధిపత్యం రోజురోజుకు పెరుగుతోంది.ఏ ఏజెన్సీ ద్వారా వీరిని నియమించారో ప్రజలకు స్పష్టత లేకుండా ఉండటం, అధికారులు కూడా ఈ వ్యవహారంపై నిశ్శబ్దంగా ఉండటం స్థానికులలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.ప్రభుత్వ ఉద్యోగులపై కూడా వీరు అజమాయిషీ చెలాయిస్తున్నారని,పనుల కోసం వచ్చే ప్రజలతో మొక్కు బడిగా సమాధానాలు ఇస్తున్నారని.సాధారణ ప్రజల నుంచి ప్రారంభించి, సర్టిఫికెట్‌లు,రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ల వరకు ఈ అవుట్‌సోర్సింగ్ సిబ్బంది 'ఒక్కటే మాట.. ఒక్కటే నిర్ణయం' అన్నట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కొంతమంది ఉద్యోగులు"డాక్యుమెంట్ పని ఏదైనా కావాలంటే మొట్టమొదట వీరి గడపే తట్టాల్సి వస్తోంది.అసలు ప్రభుత్వ సిబ్బంది ఉన్నారా లేక వీరే వ్యవహారాన్ని నడుపుతున్నారా అన్న సందేహం కలుగుతోంది" అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఈ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, పర్యవేక్షణ పూర్తిగా లోపిస్తున్నట్టు కనిపించడం ప్రజల్లో అసంతృప్తి రేపుతోంది.అధికారి స్థాయి నుంచి స్పందన లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సబ్ రిజిస్టర్ సైతం వీరేకే వంత పాడుతున్నట్లు సమాచారం. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామక వివరాలు బహిరంగా పరచాలని, కార్యాలయ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేయాలనీ,ప్రజలను వేధించే సిబ్బంది పైతక్షణ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పెరిగిపోతున్న అవినీతి కార్యకలాపాల పై జిల్లా అధికారులు వెంటనే దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మంచిర్యాల డిసిసి అధ్యక్షుడిగా రఘునాథ్ రెడ్డి నియామకం

### - ఎంపీ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు



**మంచిర్యాల, 25, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన పి.రఘునాథ్ రెడ్డి తన నియామకానంతరం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ తో సౌజన్య భేటీ జరిగింది. పార్టీ బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాలపై ఇద్దరూ పరస్పరం చర్చించుకున్నరు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కుటుంబాన్ని మరింతగా బలోపేతం చేయడంలో పూర్తిస్థాయి కృషి చేస్తానని రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం సందర్భంగా కొత్త బాధ్యతలపై పి.రఘునాథ్ రెడ్డికి ఎంపీ వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు ప్రజల సమస్యలు, యువతకు అవకాశాలు, బలమైన కాంగ్రెస్ వ్యవస్థ నిర్మాణంలో కృషి చేయాలని ఎంపీ నూత్న డిసిసి అధ్యక్షుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు



**మంచిర్యాల, 25, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత, వైద్యులు వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ కు కేంద్ర ప్రభుత్వము జాతీయ వాటర్ అవార్డ్సను అందించడంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో మారుమూల ప్రజలకు అందిం చడంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నందున జిల్లా కలెక్టర్‌కు ఈ అవార్డు రావడం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ కిషోర్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25, ప్రజాజ్యోతి :** ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పెషేంట్ కేర్ విభాగం లో విధులు నిర్వహిస్తున్న కిషోర్ మామడ మండలం తోటిగూడెం గ్రామానికి చెందిన 3 సంవత్సరాల బాబుకి అత్యవసరంగా %ం%ష ప్లేట్లెట్స్ కావాలి అని అనగానే వెంటనే స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అయ్యప్ప లో ఉండి సహాయం చేసిన కిషోర్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదలు తెలిపారు.

## మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి


### - మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్
### - డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ



**లక్ష్మణ చాంద, నవంబర్25 (ప్రజాజ్యోతి) :** మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి డ్వాక్రా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయా ణంతో పాటు డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు, డ్వాక్రా గ్రూపులో ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రుణ సౌకర్యం కూడా ఏర్పాటు చేసిందన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు చీరలు అందుకున్న మహిళలు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓడ్నాల రాజేశ్వర్, మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాకూర్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్, వినేష్, ఐకెపి ఎపిఎం నారాయణరెడ్డి, ఐకెపి సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా తులాభారాలు గోదానాలు

**ఖానాపూర్ నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** పవిత్ర గోదావరి నది ఉత్తర వాహిని గౌతమి తీరాన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తిలో లోని చింతలపేట లో వెలసిన అతి పురాతనమైన శ్రీ దత్తాత్రేయ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వేద పండితులతో మొక్కుబడుల నిమిత్తం తులాభారాలు గోదానాలు నిర్వహించారు కొలిచేవారికి కొంగుబంగారంగా చిన్న దత్తాత్రేయ పాదుకలు మహిమాన్వితమని భక్తులు వాక్యానించారు బాదర మహర్షి నెలకొల్పిన గ్రామమే బాదనకుర్తిని గౌతమ బుద్ధుని బోధనలు ఈ పవిత్ర నది తీరని జరిగాయని ఇక్కడ వెలిసిన దత్తాత్రేయుని పాదుకల ఆధారంగానే దత్తాత్రేయ ఆలయ నిర్మాణం పురాతన కాలంలో జరిగిందని పూర్వీకులు తెలిపారు రెండు గోదావరి మధ్య దీపంలో ఉన్న భాదనకుర్తి గ్రామంలో వెలిసిన శ్రీ వేణుగోపాలకృష్ణ పురాతన మందిరం తో పాటు దత్తాత్రేయ ఆలయం ప్రాచీనం పొందినని ప్రాచీన గ్రామస్తులు తెలిపారు. ఈ ఆలయాల అభివృద్ధికి గ్రామస్తులతో పాటుతన దేవాలయాలైన దేవాదాయ శాఖ సైతం చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు పురాతన దేవాలయాలైన దేవాదాయ శాఖ సైతం చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.





## ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న మహిళకు సన్మానం



**లక్ష్మణ చాంద, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** మండలంలోని పొట్ట పెల్లి (కే) గ్రామంలో మంజుల అనే మహిళ లబ్ధిదారి ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీడీవో రాథోడ్ రాధ మంగళవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమెను సన్మానించి అభినందించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈడిఐ సంస్థ వాళ్ళు మహిళలకు గ్రామపంచాయతీలో జూట్ బ్యాగ్ తయారీ శిక్షణను ఇచ్చారు. మహిళలు జూట్ బ్యాగులను తయారుచేసి మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలం గా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రియాంక ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉస్మానియా - కాకతీయ సరసన పాలమూరుమెగా భవనాలకు శంకుస్థాపన

**- పాలమూరు విశ్వవిద్యాలయానికి బంగారు అధ్యాయం**
**- కొత్త భవనాలతో భవిష్యత్ బలపడుతోంది**
**- ఇంజనీరింగ్, లా భవనాల శంకుస్థాపనతో విద్యా హబ్ దిశగా భారీ అడుగు**

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాలమూరు విశ్వవిద్యాలయాన్ని ఉస్మానియా, కాకతీయ, సెంట్రల్ విశ్వవిద్యాలయాల స్థాయిలో నిలబెట్టే లక్ష్యంతో నూతన అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఇంజనీరింగ్ మరియు లా కళాశాలల కోసం నిర్మించనున్న ఆధునిక భవనాలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అరుణ కలిసి శంకుస్థాపన చేసి భూమిపూజ చేపట్టారు.ప్రధాన మంజూరైనవి : ఇంజనీరింగ్ కళాశాల భవనానికి రూ.35 కోట్లు, లా కళాశాల భవనానికి రూ.15 కోట్లు, బాలురు, బాలికల వసతి గృహాల కోసం రూ.25





కోట్లు, పిఎం – ఉషా నిధుల కింద మంజూరు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో ఈ భవనాలు విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యవంతమైన వాతావరణం అందిస్తాయని, మహబూబ్ నగరాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దటమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాలమూరును ప్రముఖ విశ్వవిద్యాలయాల సరసన నిలబెట్టే దిశగా కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎంపీ అరుణ మాట్లాడుతూ ఇంజనీరింగ్, లా విద్య నాణ్యతను పెంపొందించేందుకు మౌలిక సదుపాయాల విస్తరణ కీలకదశలో ఉందని, వసతి గృహాలతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, పెద్ద విజయ్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, ఉపకులపతి జీఎన్ శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హింస ఏ రూపమైనా సహించం

**- 181కు వెంటనే కాల్ చేయండిలి**
**- 'వన్ స్టాప్ సెంటర్' సేవలను వినియోగించుకోండి**

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా%–%శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళలు ఇంటి వాతావరణంలోనూ,





బయట సామాజిక రంగాల్లోనూ ఎక్కడా హింసకు గురికాకుండా, ప్రతి విషయాల్లో ముందంజలో ఉండేలా కుటుంబం, సమాజం, వ్యవస్థలు కలిసి పనిచేయాలన్నారు. మన జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వన్ స్టాప్ సెంటర్ ద్వారా హింస, వేధింపులు, అత్యవసర సహాయం అవసరమైన మహిళలకు 24 గంటల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా హింస, వేధింపులు జరిగినప్పుడు వెంటనే మహిళా హెల్ప్ లైన్ 181కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ అధికారిణి జరీనా, డిఆర్డిఓ నర్సింహులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ లో మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

**- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్**

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ డ్రైవ్‌లో ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ సిబ్బందితో కలిసి మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిబుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలను గుర్తించారు.




ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 35 ద్విచక్ర వాహనాలను నిలిపివేసి, వాటిని నడిపిన మైనర్లను వారి తల్లిదండ్రులతో కలిసి స్టేషన్‌కు రప్పించారు. అనంతరం డీఎస్పీ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఎందుకు తప్పనిసరి, వాటిని పాటించకపోతే ప్రాణాలకు ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయో తల్లిదండ్రులు మరియు మైనర్లకు అవగాహన కల్పించారు. ఈసారి కేసులను ఫైన్‌తో ముగిస్తున్నప్పటికీ, ఇకపై ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వాహనాలను సీజ్ చేసి, లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరి, మైనర్లకు వాహనాలు అప్పగించకుండా తల్లిదండ్రులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**నాగర్ కర్నూలు జిల్లాలోని మహిళా సమైక్య సభ్యులకు 9.57 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ**

**సర్కారు తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు**

నాగర్ కర్నూల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మహిళా సాధికారత సాధనలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ గుర్తు చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో 1.70 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు.ఈ మేరకు మహిళా సమాఖ్యకు కలెక్టర్ లాంచనంగా చెక్కును పంపిణీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాకు వడ్డీ లేని రుణాల కింద ప్రభుత్వం 9.57.కోట్ల నిధులను కేటాయించిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సమాఖ్య ప్రతినిధులు ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు.

బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి గురించి వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. నాణ్యతతో కూడుకుని ఆకర్షణీయంగా ఉన్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుండడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ఆయా కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యం దిశగా ముందుకు సాగుతారని సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పాఠశాలల విద్యార్థుల యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి వాటిని సైతం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కాకుండా




సామాజిక అభివృద్ధిని సైతం సాధించేలా మహిళలను చైతన్యవంతులను చేయాలని సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, స్వయం సహాయక సంఘాలలో కొత్త సభ్యులను విరివిగా చేర్చుకుని, వారు కూడా ప్రభుత్వ తోడ్పాటును పొందేలా చొరవ చూపాలని అన్నారు. సభ్యుల సంఖ్య పెరిగితే సమిష్టి తత్వంతో వ్యాపారాలను మరింతగా విస్తరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మండల సమాఖ్య సమావేశాలలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి విస్తృత చర్చ జరపాలన్నారు. మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రూ9. 57కోట్ల రుణాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, ఇతర ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవమే మా మొదటి ప్రాధాన్యం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ నవంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళ అంటే కుటుంబానికి పునాది, సమాజానికి మార్గదర్శకురాలని, మహిళల జీవితాల్లో ధైర్యం, ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం పెంపొందించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక సంఘాల 1,539 మంది సభ్యులకు మొత్తం రూ.1,84,39,513 విలువైన వడ్డీ లేని రుణ చెక్కులను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి, కుటుంబ ఆదాయాభివృద్ధికి బలమైన మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. గత పదేళ్లుగా మహిళా సంఘాలను పట్టించుకోని పాలకులు వడ్డీ లేని రుణాల పథకాన్ని నిలిపివేశారని విమర్శించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకాన్ని పునఃప్రారంభించి మహిళల చేతుల్లో ఆర్థిక శక్తి పెట్టిందని చెప్పారు. గత రెండేళ్లలో జిల్లాలో మహిళలకు సుమారు 21 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేశామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పును తెచ్చిందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో జిల్లాలోనే మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ద్వారా రూ.1292 కోట్ల మేర లబ్ధి పొందడం ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల గౌరవాన్ని పెంపొందించామని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలు అందుతున్నాయని అన్నారు. మహిళలు కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని సూచిస్తూ, మహిళల ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి సొసైటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

“మీరు మాకు ఓటు మాత్రమే కాదు, మా విజయానికి బలమైన శక్తి. మిమ్మల్ని మా కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం మా ధర్మం” అని ఎమ్మెల్యే భావోద్వేగంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక విధానాలు అమలు చేస్తోందని అన్నారు. గత రెండు సంవత్సరాల్లో మూడు విడతలుగా వడ్డీరహిత రుణాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. మొదటి విడతగా రూ.58.90 లక్షలు, రెండవ విడతగా రూ.9.81 కోట్లు, నేడు మూడవ విడతగా రూ.10.49 కోట్లు అందజేశారు.

ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ గ్రామాల స్థాయిలో పూర్తవుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా పాఠశాలల రిపేర్ పనులు, స్కూల్ యూనిఫాం కుట్టు పనులు వంటి కార్యక్రమాలు చేపట్టి కుటుంబాలకు ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. సభ్యురాలు పూజిత మాట్లాడుతూ, “బస్సు టికెట్ కొనే స్థితి నుంచి బస్సు యజమానులుగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది” అని పేర్కొన్నారు. మరో సభ్యురాలు సుమిత్ర మహిళల ఉపాధి, ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మత్స్య సహకార సంఘం ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, డిఆర్డిఓ నర్సింహులు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా రుణాలు సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల నవంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న రుణాలను సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఫలితంగా మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు,ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో సేర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అట్టహాసంగా జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలికి గుర్తింపు,గౌరవం ఉండాలని ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను అందజేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ,వచ్చిన ఆదాయాన్ని పొదుపు చేస్తూ కుటుంబ అవసరాలకు వినియోగిస్తుండడంతో కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదుగుతున్నారని కొనియాడారు. పిల్లల పెళ్లిళ్లు చేయడానికి,ఇంటి నిర్మాణాలకు,ఇతర కుటుంబ అవసరాలకు గతంలో ప్రైవేట్ వ్యక్తులతో అప్పులు చేసి వడ్డీలు కట్టేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చేదని,ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తున్న వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు ఆస్కారమేర్పడిందన్నారు.ఇదివరకు కరువు కాటకాలకు నిలయంగా ఉన్న గద్వాల ప్రాంతంలో ప్రస్తుతం సాగునీరు పుష్కలంగా ఉండడంతో మంచి పంటలు పండుతున్నాయని,ఆ పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మహిళల ద్వారానే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పమని,అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేలా మహిళలు తీసుకున్న రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని,రూ.10 కోట్లకు




అధిపతులు కావాలని ఆకాంక్షించారు.మహిళలు అభివృద్ధి చెందితేనే వారి గ్రామాలు, జిల్లా, రాష్ట్రం కూడా ప్రగతి పథంలో ముందుకు దూసుకెళుతుందన్నారు.మహిళలకు వివిధ వ్యాపార రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు గద్వాలలో మహిళ శిక్షణ కేంద్రం నిర్మాణంలో ఉందని, రెండు నెలల్లోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు.సన్న బియ్యం,ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,కొత్త రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకెళ్తోందనీ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ,గత శనివారం గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సందర్భంగా పలువురు మహిళా సంఘాల సభ్యులు వడ్డీ లేని రుణాలు కావాలని కోరారని,ప్రభుత్వ నిర్ణయంతో త్వరగానే సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు.ప్రస్తుతం జిల్లాకు మొత్తం 4724 సంఘాలకు రూ.5.10 కోట్ల వడ్డీ లేని రుణాలు రావడం జరిగిందని,ఇదివరకు కూడా వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల్లో లేని మహిళలను కూడా సంఘాల్లో చేర్పించి ప్రతి ఆడపడుచు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు.మహిళలు పెట్రోల్ బంకుల,సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహణతో కూడా సంపాదించే అవకాశాన్ని కలిగించడం జరిగిందన్నారు.ప్రభుత్వం నుంచి బస్సులు కొనుగోలు చేసేందుకు జిల్లాలోని మూడు మండలాల మహిళా సంఘాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరిగిందని,మిగిలిన మండలాలకు కూడా త్వరలోనే బస్సులు కొనుగోలు చేసేందుకు సహకరిస్తామన్నారు.ఈ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లోను మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని,జిల్లాలోని ఆయా పాఠశాలల్లో రూ.10 కోట్లకు పైగా నిధులతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు.పంచాయతీ ఎన్నికల్లోను ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం గర్వకారణమన్నారు.అనంతరం గద్వాల నియోజకవర్గ వర్గానికి సంబంధించి 2248 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రూ.2.28 కోట్ల విలువైన చెక్కును ఎమ్మెల్యే కలెక్టర్ తో కలిసి ఆయా మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు,డిపిఎం లు సలోమి,అరుణ,ఆయా మండలాల మహిళ సంఘాల అధ్యక్షులు,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు,మహిళల భద్రతపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు:షి టీమ్

గద్వాల నవంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని,జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు.ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్,మహిళలపై వేధింపులు,పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు,వాటిని ఎలా గుర్తించాలి, వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు,స్కూళ్లు,కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని




తెలిపారు.వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ను సంప్రదించాలని అధికారులు సూచించారు.ఇట్టి విధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు.ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని,ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది.జిల్లా పోలీస్ శాఖ బాలికలు,మహిళల భద్రత,గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని,ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఎం.తేజస్విని,కానిస్టేబుల్ దివ్య వాణి,కాలేజీ ప్రిన్సిపాల్ పార్వతి,ఇతర అధ్యాపకులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుడ్యముతో పాటు మానసిక ఆరోగ్యం

- ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- యువతకు క్రికెట్ కిట్లను పంపిణి

**రాయపర్తి నవంబర్ 25 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మంగళవారంస్థానిక అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి మండల పార్టీ నాయకులు బొమ్మినేని సురేందర్ రెడ్డి, గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, కోలా సంపత్, సాయి కిరణ్, ప్రవీణ్, పార్టీ నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిసిపి అంకిత్ కుమార్





**శాయంపేట నవంబర్ 24 ప్రజాజ్యోతి :** శాయంపేట మండలం లోని పోలీస్ స్టేషన్ ను సోమవారం ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు తనిఖీ చేశారు. వార్షికోత్సవ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి మొక్కలను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనకి నిర్వహించి పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని కలి గించాలని పోలీసు లకు తగు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు ఎస్సై పరమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ



- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన ఉపముఖ్యమంత్రి, సీఎస్ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీని మంగళవారం ఏకకాలంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా డిప్యుటీ సీఎం మాట్లాడుతూ... మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు.. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండు, మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పటికే పంపిణీ చేశామని, 25, 26వ తేదీల్లో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు డిప్యూటీ సీఎం ప్రశంసలు తెలిపారు. ఇందిరమ్మ చీరల గురించి మహిళల నుండి ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రత్యేక శ్రద్ధ, సమన్వయంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల లో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లాల కలెక్టర్లు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 304 కోట్లను సోమవారం జమ చేసిందన్నారు.

హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అడిగిన వివరాలకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హనుమకొండ జిల్లాకు సంబంధించి 2బిహెచ్ కె, ఇందిరమ్మ ఇండ్ల వివరాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియజేశారు. జిల్లాలోని న్యాశాయంపేట, కమలాపూర్ లలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో రెండువేల ఎనిమిది వందల ఇండ్లను మంజూరు చేసామని, ఇందులో పదిహేడు వందలు చేశామని, మిగతా వారు ఇండ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా లేమని ఇచ్చారని, వారి స్థానంలో ప్రత్యామ్నాయ అరుల జాబితాను గుర్తిస్తున్నట్లు సీఎస్ రామకృష్ణారావు కు కలెక్టర్ తెలియజేశారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కి ఏర్పాట్లు హనుమకొండ జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి 12 మండలాలకు చెందిన 9046 మహిళా స్వయం సహాయక సంఘాలకు 6కోట్ల 51 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో పాటు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఒ మేన శ్రీను, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఇతర అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి ఆలయంలో ఫోటోలు, వీడియోలు తీయకూడదు

- భద్రకాళి దేవస్థానం ఈవో రామల సునీత
- రాజు వెడ్స్ రాంబాయి చిత్ర యూనిట్ అమ్మవారిని దర్శించారు





**హనుమకొండ నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం ఇటీవల విడుదలయిన రాజు వెడ్స్ రాంబాయి చిత్రం హీరో అఖిల్, నిర్మాతలు రాహుల్, వేణు దర్శకులు సాయిలు కంపాటిలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ నవన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ కటకం రాములు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. సోమవారం సాయంకాలం దేవాలయ కార్యాలయములో కార్యనిర్వహణాధికారి దేవాలయ అర్చకులు మరియు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అర్చకులు, సిబ్బంది అందరూ తమ తమ విధులకు సకాలము హాజరు కావలెనని అంతేకాకుండా అమ్మవారి ఫోటోలు, వీడియోలు తీయకూడదని ఆదేశించియున్నారు. దేవాలయమును, ప్రాంగణమును ఎప్పటికప్పుడు పరిశుభ్రముగా ఉంచవలెనని సిబ్బందినిఆదేశించియున్నారు ఇట్టి విషయములలో ఎటువంటి అలసత్వము వహించినా దేవాదాయ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని తెలిపియున్నారు. భక్తులకు మనవి ఆగమ శాస్త్రం ప్రకారం అమ్మవారి ఫోటోలు, వీడియోలు తీయుట సమంజసం కానందున నిషేదించనైనదని తెలిపియున్నారు. శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్ కార్య నిర్వహణాధికారి,సహాయ కమీషనర్ రామల సునీత తెలియచేశారు.

## రైతులు వరి ధాన్యాన్ని మధ్యదారులకు అమ్మి మోసపోవద్దు



**శాయంపేట నవంబర్ 24 ప్రజాజ్యోతి :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకోవద్దని ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధర పొందాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఆదేశానుసారం మండలంలోని కాట్రపల్లి సూర్య నాయక్ తండా గోవిందపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ పొందాలన్నారు. ఈ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను తాలూ తేమ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణుగోపాలరావు, పిఎసిఎస్ సీఈవో రాజమోహన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి వైనాల కుమారస్వామి చిందం రవి దుబాస్ కృష్ణమూర్తి మారపెల్లి కట్టయ్య జగన్ రఘు సింగ్ లక్ష్మణరావు మొగిలి మంజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు

**హనుమకొండ, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో రానున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి కీలక సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో మొత్తం 12 మండలాలకు చెందిన గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లను ఖరారుచేశారు. జిల్లాలో ఉన్న మొత్తం 12 మండలాల్లోని 210 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామాల జనాభా గణాంకాలు, సామాజిక వర్గాల శాతం, మహిళల రిజర్వేషన్ నిబంధనలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్లు నిర్ణయించారని తెలిపారు. ఖరారైన ఈ వివరాలను టి-పోల్ ( టీ పోల్) సాఫ్ట్‌వేర్‌లో నమోదు

హనుమకొండ కలెక్టరేట్లో సమావేశం



చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారికంగా నివేదించ నున్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ పాల్గొని రిజర్వేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. మండల వైస్ ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు సమావేశానికి హాజరై రిజర్వేషన్ విధానం, ఎంపిక ప్రక్రియపై తమ ప్రశ్నలను అడిగి అధికారుల నుంచి వివరణలు తీసుకున్నారు.

**అధికారులు మాట్లాడుతూ..** "పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరిగింది. మండలాల వారీగా అన్ని వివరాలు త్వరితగతిన రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందించనున్నాం. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను చట్టబద్ధంగా మరియు స్పష్టతతో చేపడతాం" అని పేర్కొన్నారు. సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా రిజర్వేషన్ విధానంపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, తదుపరి దశలపై అధికారులను ప్రశ్నించారు. మొత్తం ప్రక్రియ శాంతి యుతంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

- కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 159 అర్జీలు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారు లను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులను ప్రజలు అందించిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ, మున్సిపల్, రెవెన్యూ, డి ఆర్ డి ఓ, వ్యవసాయ, ఉపాధి కల్పన, ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించిన 159 సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదు





- గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదు,
- వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది..
- 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద దేవి



**వర్ధన్నపేట నవంబర్ 25, ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించనున్న ఆసుపత్రికి భూమిపూజను కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, టీజీ క్యాబ్ చైర్మన్ శ్రీ మార్నేని రవీందర్ రావులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కళ అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉప్పరపల్లి వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు వైద్యం కోసం ఎంజీఎం వెళ్లాల్సి వస్తుందని, వర్ధన్నపేట నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, డయాలసిస్ సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతుందని, కోర్టు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు హనుమకొండకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడారంగ బలోపేతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, త్వరలోనే నియోజకవర్గానికి స్టేడియం మంజూరు అవుతుందన్నారు. ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నారని, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మహిళా కలెక్టర్ అయిన అనునిత్యం ప్రజల్లో ఉంటూ మెరుగ్గా పనిచేస్తున్నారని, వరంగల్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రజలు సమీప ప్రాంతాల్లోనే నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, సిబ్బంది నియామకాలు అన్నింటినీ ప్రాధాన్యతతో అమలు చేస్తాం. ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తాము. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది. ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు. ల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, 1-2 సంవత్సరాలు ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, మెడికల్ హబ్‌గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ జిల్లా డిఎంహెచ్ఓ సాంబ శివరావు, డిసిహెచ్ రామ్మూర్తి, సూపరింటెంట్ నరసింహ స్వామి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన భూమిని పరిశీలించిన తహసిల్దార్



**హసన్‌పర్తి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** ఎర్రగట్టుగుట్ట దేవస్థాన భూమిపై కొంత మంది కబ్జాదారులు కన్నేశారని స్థానిక నేతల ఫిర్యాదుతో తహసిల్దార్ కిరణ్‌కుమార్ సిబ్బందితో కలిసి భూమిని పరిశీలించారు. దేవస్థానానికి చెందిన 127 సర్వే నంబర్‌ను 137గా మార్చి ఆక్రమించడానికి ప్రయ త్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్‌కు వివరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు భూమిని చూపించామని వారు తెలిపారు. పరిశీలనలో రికార్డులు పరిశీలించిన తహసిల్దార్ దేవస్థాన భూమి స్పష్టంగా 127 సర్వే నంబర్‌లోనే ఉందని గుర్తించారు. పూర్తి వివరాలతో పత్రాలు అందజేస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అధికారులు మారినా ఎటువంటి వివాదాలు రాకుండా దేవస్థాన భూమిని పకడ్బందీగా కాపాడుతామని తెలిపారు. తహసిల్దార్‌కు వివరాలు చెప్పిన వారిలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ చైర్మన్ జన్ను రవీందర్, మాజీ జెడ్పీటీసీ వింజమూరు వెంకటేశ్వర్లు, 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, కోడెల మురళి, గొర్రె కిరణ్, సాంబయ్య, హసన్‌పర్తి జిపిఓ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికుల వలె పని చేయాలి

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






**రాయపర్తి నవంబర్ 25 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీకార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో గ్రామ పార్టీ ఇంచార్జీలు, గ్రామ నాయకుల వారిగా సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మండల పార్టీ ఇంచార్జి మంగళపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, జక్కుల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ మహిళ అధ్యక్షులు గాజలపాటి నర్మదా, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, బందెల బాలరాజ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జీలు, యూత్ %ఇ% సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**హాలియా,నవంబర్25(ప్రజా జ్యోతి)**

విద్యార్థులు విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ అన్నారు.మంగళవారం 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నల్లగొండ జట్టుకు ఎంపికైన స్థానిక




ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి యోగేందర్ నాయక్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు లు,ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహమ్మద్ కరీం,వ్యాయామ ఉపాధ్యాయుడు అవుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఆలేరు, నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ



సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరు మీద కొన్ని కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడపడుచులకు అండగా ఉంటూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## పన్నుల వసూళ్లలో 100 శాతం లక్ష్యం సాధించాలి

### – మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేసి ఈ ఆర్థిక సంవత్సరం (2025%-%26) ముగిసే నాటికి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం రోజున మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంటి




పన్ను, నీటి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణలపై వార్డు అధికారులతో పాటు బిల్ కలెక్టర్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అధికారులు వివరించిన గణాంకాల ప్రకారం,ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్ను మొత్తం 2 కోట్లు 76 లక్షల 9 వేలు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో ఇప్పటివరకు కేవలం 64 లక్షల 55 వేలు మాత్రమే వసూలు కాగా, ఇంకా 2 కోట్లు 11 లక్షల 54 వేలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. మొత్తం వసూళ్లలో ఇప్పటి వరకు 23.38శాతం మాత్రమే పూర్తయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు%-%సిబ్బంది మరింత కృషి చేసి, ప్రతి వార్డు స్థాయిలో పన్నుల చెల్లింపుదారులను ప్రోత్సహించి, పెండింగ్ ఉన్న మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేయాలని కమిషనర్ సూచించారు. మార్చి 31, 2026 నాటికి పన్నుల వసూళ్లను 100 శాతం పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ నిర్మల, సీనియర్ అసిస్టెంట్లు పి. ఆదిత్య, పి. రాజేష్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**హాలియా,నవంబర్25(ప్రజా జ్యోతి):**

సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని



తిమ్మాపురం గ్రామానికి చెందిన గాద పుల్లయ్య కు మంజూరైన రూ 28 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం సహాయనిది పథకం ఒక వరం లాంటిదని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వద్దే లింగారెడ్డి,బద్దెపాక విగ్నేష్,గాదే చంద్రయ్య పాల్గొన్నారు.

# మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి

**అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం**

**కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు**

**ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి.**

**హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం**

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**

**ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం**

**తెలంగాణలో రైతుల కన్నీటి గాధ**

**కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడుతున్న తెలంగాణ ప్రజలు**

**ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదా రేవంత్**

**ఇది ప్రజా ప్రభుత్వం కాదు, పనికిరాని ప్రభుత్వం**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, నవంబర్ 25(ప్రజా జ్యోతి )**

ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో తరిమికొడదాం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు నిచ్చారు.



మంగళవారం దేవరకొండ పట్టణంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం జీ. బీమనపల్లి గ్రామానికి చెందిన 20కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని ఆయన అన్నారు.అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు అని ఆయన తెలిపారు.ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి అని ఆయన పిలుపు నిచ్చారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని ఆయన అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన తెలిపారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా అని ఆయన తెలిపారు.తెలంగాణలో రైతుల కన్నీటి గాధ అని,కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగబడుతున్న తెలంగాణ ప్రజలు అని ఆయన గుర్తు చేశారు.ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదా రేవంత్ ప్రభుత్వానికి లేదు అని ఆయన అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం కాదు, పనికిరాని ప్రభుత్వం అని ఆయన పేర్కొనారు.వెనకటి రోజులు తెస్తాడు అంటే ఏమో అనుకున్నాం కానీ,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల కష్టాలని గుర్తు చేస్తున్న రేవంత్ సర్కార్ అని అన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన తెలిపారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని ఆయన తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కంభంపాటి శ్రీను,సింగం వెంకటయ్య, బోగాజు సైద్ది రెడ్డి, బెల్లీ కోటేష్,అంజి, లింగస్వామి, గుండబోయిన శివ,సుదినబోయిన అంజి, జిల్లిబోయిన వెంకటేష్, ఎంపర్ల లింగయ్య, సంకబుడ్డి కోటేష్, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి,కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,దూదిపాల రాజేందర్ రెడ్డి, రాయినబోయిన శ్రీను, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కాంటాల్లో తేడా..

**ఐకెపి నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**నలుగురు రైతుల ఒక లోడు ధాన్యానికి 40 నుండి 50 వేల నష్టం**

**పెట్రోల్ మీద పోసుకొని ఆత్మహ ఆత్మహత్యాయత్నానికి దిగిన రైతులు**

**తుంగతుర్తి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి):**



ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా (తూకం) లెక్కల్లో భారీ తేడాలు రావడంతో రైతుల్లో ఆగ్రహం చెలరేగింది. తమ కష్టార్జిత పంటను కాంటాల్లో తక్కువ బరువుగా చూపిస్తూ నష్టపరుస్తున్నారని ఆరోపణలు చేస్తూ రైతులు కేంద్రం ముందు ఆందోళనకు దిగారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో వివో కడియం రమణ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఇట్టి ఐకెపి కేంద్రంలో షేక్ అహ్మద్ హుస్సేన్, ఉప్పుల వెంకన్న,



వడ్లకొండ సాయి రెడ్డి అనే రైతులు గత నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తమ ధాన్యాన్ని తీసుకురాగా..మ్యాచర్ వచ్చిన తర్వాత ఐకెపి నిర్వాహకుల సూచనల మేరకు హమాలీలు ఒక బస్తాకు 41.50 గ్రాముల ధాన్యాన్ని కాంటాలు పెట్టడం జరిగింది. ఇక్కడ వరకు సవ్యంగానే ఉన్నప్పటికీ, లారీ మునగాల మండలంలోని శ్రీ ఆంజనేయ రైస్ ఇండస్ట్రీస్ కు పంపించడం జరిగింది. అక్కడికి వెళ్లిన తర్వాత మిల్లు, ఐకెపి నిర్వాహకులు ఒక బస్తాకు 3 కేజీల చొప్పున కట్ చేస్తామని చెప్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా అట్టి మిల్లులో అన్లోడ్ చేసుకోవడం జరిగింది. ఇదేమిటని రైతులు నిర్వాహకులను వివరణ అడగగా అక్కడికి వెళ్లిన లారీలో మొత్తం 12 క్వింటాల ధాన్యం తక్కువ వచ్చిందని చెప్పడంతో రైతులు తాహసిల్దార్ ను ఫోన్లో సంప్రదించగా మిల్లు యజమాని కి ఫోన్ చేసి తాహసిల్దార్ వివరణ అడగగా 12 క్వింటాలు కాదు 15.80 కిలోల ధాన్యం కట్ చేయడం జరిగినట్లు తెలిపారు. దీంతో కాంటాల్లో అవకతవకలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన కొందరు రైతులు తీవ్ర ఆవేదన చెందుతూ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయడానికి ప్రయత్నించారు. సంఘటన అక్కడివారిలో కలకలం రేపింది. వెంటనే రైతులు నాయకులు, గ్రామ పెద్దలు, పోలీసులు ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొని రైతులకు నచ్చ చెప్పారు.రైతులు మాట్లాడుతూ... ఒక్కో బస్తా కు మూడు కేజీలు తక్కువ చూపించడంతో ఒక్క లారీ కి మాకు సుమారు 40, నుండి 50, వేల నష్టం వచ్చినట్లు వాపోతున్నారు. ఈ ఐకెపి కేంద్రంలో ప్రతి సంవత్సరం ఫిర్యాదులే%'% కానీ చర్యలు లేవు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం విలువ కోల్పోతుంది" అని వాపోయారు. అధికారులు స్థలానికి చేరుకుని కాంటాలను పునఃపరిశీలించి, అవకతవకలపై దర్యాప్తు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తూకం యంత్రాలను మళ్లీ సరిచేసి, పారదర్శకత కల్పిస్తామని, నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**ఐకెపి నిర్వాహకుల వివరణ**

కాంటా మిషన్ లో తేడా రావడంతో వెంటనే అట్టి మిషన్ ను సరిచేసి 38 కిలోలు కాంటా చేసి వేరే లారీ కి లోడ్ చేసి పంపించడం జరిగింది. తూకాల తో నష్టపోయిన రైతులకు మేమే నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

# 46 జీవోను రద్దు చేయాలి

**స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా ఇవ్వాలి**

**బీసీ రిజర్వేషన్లను ఇవ్వకుండా ఎలక్షన్లకు పోతే రాష్ట్రంలో యుద్ధమే**

**పల్లగొర్ల మోది రాందేవ్**

**నార్కట్ పల్లి, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి ):**

స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని, 46 జీవోను రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్ల గొర్ల మోదీ రాందేవ్ అన్నారు. మంగళవారం నార్కట్పల్లి బస్టాండ్ నుండి నల్గొండ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోది మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీజీ రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎలక్షన్ కు పోతే రాష్ట్రాన్ని అగ్ని గుండం చేసి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. 79 ఏళ్ల స్వతంత్ర తెలంగాణలో బీసీలకు ఏ రాష్ట్రంలో స్వాతంత్రం రాలేదన్నారు. ఇంతవరకు ముఖ్యమంత్రి కాలేదు. సరైన అంత స్థానంలో ఎమ్మెల్యేలు మంత్రులు కాలేదని, ఇప్పుడు సర్పంచులు అయితే గిట్ల ఓరుస్తలేరు అంటే ఈ రాజ్యం అడవిక రాజ్యమా, రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం



ఇచ్చిన 46 జీవోను రద్దు చేయాలని, పార్టీలపరంగా రిజర్వేషన్లను పెట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేదు. రెండు రోజులలో ఎన్నికలు జరిపే విషయంలో నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటి సందర్భంలో ఎట్టి పరిస్థితులలో చట్టబద్ధంగానే ఎన్నికలు జరపాలని అన్నారు. జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరపాలని బీసీ సంఘం మరియు అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఇందుకోసం బీసీ సంఘం మరియు అఖిలపక్ష నాయకులు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయమునకు రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయని తెలిపారు. అదేవిధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి కానీ, దీనికి రాజ్యాంగబద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారం అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక బి.ఆర్ రాష్ట్రాలలో కూడా వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి కానీ, ఆ రాష్ట్రాలలో బీసీ లుతిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితే గోని జనార్దన్ గౌడ్, ఎడ్ల మహాలింగం, కర్నాటియాదగిరి పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలి

**మహిళలు సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాలి**

**స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ నవంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 26 కోట్ల 34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు.





మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలని, ధైర్యంగా ముందుకు వెళ్లాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం తోడుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను మహిళల పేరుపైన ఇస్తున్నదని, అందువలన మహిళలు ప్రతి అంశంపై మనసుపెట్టి నేర్చుకోవడంతోపాటు, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్గొండ జిల్లా ఇటీవల జాతీయస్థాయి అవార్డు పొందిందని, మహిళా సంఘాలు సైతం



అవార్డు పొందే దిశగా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం మహిళలకు పెట్రోల్ పంపులను అప్పగించిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన పెట్రోల్ పంపును డిసెంబర్లో ప్రారంభిస్తామని, అలాగే తిప్పర్తి లో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తామని, నల్గొండ,తిప్పర్తి మండలాలలో రైస్ మిల్లుల నిర్వహణకు మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇప్పించి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పీడీలు నల్గొండ జిల్లా పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోని 32 మండలాలలో ఉన్న 22వేల 997 స్వయం సహాయక మహిళా సంఘాలకు డిసెంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2025 వరకు అందించిన 66 కోట్ల 78 లక్షల రూపాయల వద్దే లేని రుణాల చెక్కును ప్రదర్శించారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, నల్గొండ నియోజకవర్గంలోని మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

– హాజరు పట్టిక పరిశీలించి, సమయపాలన పాటిస్తున్నారా లేదా?





**భిక్కనూరు నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్చార్జ్ డిప్యూటీ డిఎంహెచ్వో వైద్యాధికారి విజయ మహాలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలోని హాజరు పట్టికను పరిశీలించి, సిబ్బంది సమయానికి వస్తున్నారా లేదా అని చూశారు. అందరూ సమయపాలన పాటించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. అనంతరం వార్డు, ఫార్మసీని సందర్శించి ఫార్మసీలో ఎక్స్పైర్ అయిన ట్రాక్స్ ఉన్నాయో అని తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ లో ఎంతమంది ఉన్నారు, ప్రతి నెల ఎంత మంది గర్భిణి స్త్రీలు డెలివరీ అయ్యారు, డెలివరీ అయిన వాళ్ళు ఎంతమంది అని అడిగి మరియు పురుషుల వ్యాసేటామీ కొరకు ఎంతమంది ముందుకు వచ్చారు, వారి వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. మరియు ఎన్సీడీ ప్రోగ్రాంలో 30 సంవత్సరాలు పైబడి బి పి, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను, వారికి అందిన మందుల వివరాలు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈరోజు అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలను వైద్యాధికారి దివ్య పరిశీలించారు. అలాగే 7 ఉపకేంద్రాలలో నిర్వహించబడుతున్న అవగాహన సదస్సులు మరియు వైద్య కార్యక్రమాలను గురించి వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించాడు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివ్య మరియు దోమకొండ క్లస్టర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పూజ, సూపర్వైజర్ సువర్ణ, టెక్నీషియన్ నర్సింగ్, సతీష్, యాదమ్మ ఆశ కార్యకర్తలు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట





**మోర్తాడ్ నవంబర్ 25(ప్రజా జ్యోతి)** మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం మోర్తాడ్ లోని తక్కురీ వాడలో బాల్కొండ నియోజకవర్గస్థాయి మహిళా సంఘాల వడ్డీ లేని రుణాల రాయితీ పంపిణీ కార్యక్రమానికి నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు ప్రభుత్వ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో మహిళా సంఘ ప్రతినిధులు ముందుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం తాగునీటి వసతి విద్యుత్ సౌకర్యం వంటి ఎన్నో పనులను నిర్ణీత వ్యవధిలో వేగంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటిని కూడా మహిళలు చక్కగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు మహిళలకు నామమాత్రపు రుణాలు అందేవని ప్రస్తుతం ఒక్కో సంఘానికి 20 లక్షలకు పైగా రుణాలు అందుతున్నాయని ఈ రుణాలను వినియోగించుకొని మహిళలు చిరు వ్యాపారాల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని అన్నారు. బాల్కొండనియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాలకు 6.33 కోట్ల రూపాయల విలువైన వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని సంబంధిత రాయితీ పంపిణీ కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఆర్థికంగాఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ మహిళా సంఘాలకు రాష్ట్రవ్యాప్తంగా 34 కోట్ల వడ్డీ రాయితీ మంజూరు చేయడం జరిగిందని అంతేకాకుండా ఇందిరమ్మ పేరుతో నాణ్యమైన చీరలను సైతం అందించడం జరిగిందని అన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాల ప్రతినిధులకు 6.33 కోట్ల రూపాయల విలువైన వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల డిఆర్డిఏ డిపిఎం రాజేశ్వర్ డైరెక్టర్లు మహిపాల్ రాములు నవీద్ రంజిత్ నియోజకవర్గ పరిధిలోని ఐకెపి ఏపీఎమ్లు మాణిక్యం కుంట గంగాధర్ శ్యామ్ కిరణ్ ప్రమీల గంగారాం గంగరాజు హిమబాల సీసీలు తడకల శ్రీనివాస్ కుంటశ్రీనివాస్ మహేందర్ గాజుల శ్రీనివాస్ సంతోష్ గంగాధర్ గంగలలిత ప్రసాద్ మహిళా సమాఖ్య సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 25. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా స్థాయి పూర్వ ప్రాథమిక బోధకుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 70 ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక విద్యను అధికారికంగా ప్రారంభించడం జరిగిందని ఈ పాఠశాలల్లో బోధకులు, ఆయాలను కూడా నియమించామని తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన పూర్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం వాటిలో ఫర్నిచర్ క్రీడా పరికరాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో విద్యార్థులను ఆకర్షణీయంగా నిలిచే విధంగా రంగు రంగులతో గదులను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని, నూతనంగా ఎంపికైన బోధకులు పూర్తిస్థాయి ఆసక్తితో విద్యార్థులను ఆటపాటలతో ఆడిస్తూ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా జాయ్ ఫుల్ లర్నింగ్ క్లాస్ రూమ్ వాతావరణం ఉండాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అకాడమీ అధికారి వేణుగోపాల్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి నాగవేందర్, రిసోర్స్ పర్సన్స్ నర్సింగ్ రావు,హరి ప్రసాద్, లింబాద్రి నవీన్ , ప్రశాంత్,భవాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కిసాన్ సెల్ అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి




**రాజంపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మంజూరు ఇండ్లకు ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా పేదలకు భారీగా ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ చీరలు కూడా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కొందరు లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వదంతులను నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరారు. కార్యక్రమంలో గ్రామ టౌన్ అధ్యక్షులు బెసా చంద్రన్, పీఎస్, %చీూఖ×% మండల అధ్యక్షుడు జమీల్, సొసైటీ డైరెక్టర్ సాయి బాబా, దుర్గం, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు అందాల సురేష్, గ్రామస్తులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**బాన్సువాడ ఆర్.సి నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్లో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల రాయితీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు గాను మొత్తం 3 కోట్లు 60 లక్షల రూపాయల విలువైన రాయితీ చెక్కులను 3,465 మహిళా సంఘాలకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ మహిళా శక్తీకరణ, స్వయం ఉపాధి మరియు గ్రామీణ ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర అపారమని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాలేఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్, నాయకులు మోహన్ నాయక్, బాబా, యండి దావూద్, వహబ్, పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో భూమి పూజ: ఎంఎల్ఏ

**భిక్కనూరు, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని జంగంపల్లి, బస్వాపూర్,భిక్కనూర్, మల్లుపల్లి, కాచాపూర్, పెద్దమల్లారెడ్డి గ్రామాలలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు.

## కొనసాగుతున్న పుట్ట ఎల్లమ్మ ఉత్సవాలు





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 25. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడువాయి మండలం కంకల్ గ్రామంలో మూడు రోజులుగా పుట్ట ఎల్లమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కంకల్ గ్రామంలో నిర్మించిన పుట్ట ఎల్లమ్మ ఆలయం వద్ద మూడు రోజులు గా గణపతి పూజ, నవగ్రహాల పూజ, యంత్రస్థాపితము, యజ్ఞము అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గౌడ సోదర,సోదరీమణులు సుక్క సాయగౌడ్, సుక్కవెంక గౌడ్, గంగాగౌడ్, కాషా గౌడ్, మహేష్ గౌడ్, బాబాగౌడ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గౌడ కులస్తులు తెలిపారు.

## కమ్మర్పల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**కమ్మర్పల్లి, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు కమ్మర్పల్లి మండలకేంద్రంలో మంగళవారం రోజున ఐకెపి సీసీ గంగా లలిత ఆధ్వర్యంలో మహిళలకు ఇంటిఇంటికి తిరుగుతూ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో విఓఏ వనజ, విజయ, ప్రియాంక, లక్ష్మి,రోజా, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నిప్పు దుండగుల గుర్తింపు చెప్పు



**ధర్పల్లి: నవంబర్/ 25 (ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రాత్రి మూడున్నర గంటల ప్రాంతంలో జరిగిన సంఘటన తో ప్రజలు అయోమయ,పాలవు తున్నారు వాహనాలకు రక్ష ఎవరు అంటూ సీసీ కెమెరాలు లేని స్థలాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అందులో ఇది ఒకటి సబ్ స్టేషన్ వద్ద పార్క్ చేసిన చెలిమెల రంజిత్ కి చెందిన మహేంద్ర ఎక్స్ యువీ కారును గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్టు తెలుస్తుంది ఇంతకుముందు రెండు సైకిల్ మోటార్లు ఒకటి సొసైటీ వద్ద ఆంధ్ర నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన వ్యక్తి చెందిన హీరో ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టినట్టు సమాచారం సబ్ స్టేషన్కు చెందిన సిబ్బంది మూడున్నర గంట ప్రాంతంలో బండి ఓనర్ కు సమాచారం ఇవ్వగా యజమాని రంజిత్ బాధతో వచ్చి చూసి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడం తో ఎస్సై కళ్యాణి తన సిబ్బందితో కలిసి వచ్చి ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేసి మంటలను అదుపు చేశారు నిందితులను త్వరలో పట్టుకుంటామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.

## గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు: వైద్యాధికారి డాక్టర్ సురేష్





**రామారెడ్డి నవంబర్ 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రభుత్వ దవాఖానాలో డాక్టర్ సురేష్ 32 మంది గర్భిణీలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరం ఉన్న వారి నుండి రక్తం సేకరించి వారికి అవసరమైన పరీక్షలు చేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీలు మంచి పౌష్టికమైన ఆహారం తీసుకోవాలి,ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంబడే ప్రభుత్వ దవాఖానాకు వచ్చి తెలిపినచో వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుంది. అని తెలపడం జరిగింది అనంతరం ఆశ మీటింగ్ ఏఎన్ఎం లకు సీజనల్ వ్యాధుల పై ప్రజలకు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలలో అవేర్నెస్ కలిపించి సీజనల్ వ్యాదులను రాకుండా చూడాలని చూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది, గర్భిణులు,పాల్గొన్నారు.

# చెత్త కుప్పలో ఐమాక్స్ పోల్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్. 25** ఇందల్వాయి మండల కేంద్ర పరిధిలోని ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి ప్రక్కనగల ఇందల్వాయి గ్రామానికి వెళ్లే ముఖ ద్వారం వద్ద గతంలో ఐమాక్స్ పోల్ లైట్లు అమర్చారు. గత వారం రోజుల క్రితం లారీ ఢీకొని ఐమాక్స్ ఫోల్ నేలకూలి కింద పడడంతో మరమ్మత్తులు చేయకుండా చెతకుప్పలో పడేశారు. దీంతో ఇందల్వాయి గ్రామానికి చెందిన గ్రామస్తులు రాత్రి వేళలో ఐమాక్స్ లైట్లు వెలగకపోవడం వారం రోజుల నుండి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందల్వాయి గ్రామాభివృద్ధి కమిటీ గానీ, సిబ్బంది గానీ ఇప్పటివరకు పట్టించుకునే పాపాన పోలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఇందల్వాయి గ్రామ అభివృద్ధి కమిటీ,గ్రామ సిబ్బంది పట్టించుకోని పడిపోయిన ఐమాక్స్ ఫోల్, లైట్లకు మరమ్మత్తులు చేసి పోల్ సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నా భర్తను రప్పించినందుకు ప్రభుత్వంకు రుణపడి వుంటాం



**కమ్మర్పల్లి నవంబర్ 25,ప్రజాజ్యోతి.** ప్రభుత్వ చొరవతో స్వదేశానికి వచ్చిన గిరిజన యువకుడు గత 30 రోజుల కిందట కువైట్ దేశంలో ఆశ కొత్తూరు గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే యువకుడు ఆచూకీ తెలియకపోవడంతో ఇక్కడ ఉన్న కుటుంబ సభ్యులు అయోమయానికి గురయ్యారు ఇట్టి సమస్యను స్థానిక బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి మరియు గ్రామానికి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకు వెళ్లగా కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకుడు పడిగెల ప్రవీణ్ గారు హైదరాబాద్ తీసుకువెళ్లి ప్రజాభవన్లో ప్రవాసి ప్రజావాణి లో ఇన్చార్జిగా ఉన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి మరియు రాష్ట్ర గల్ఫ్ అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి లను మరియు ప్రభుత్వ అధికారులకు కలిసి విన్నవించడం జరిగింది . దీనికి ప్రభుత్వం స్పందించి అక్కడ కువైట్లో ఉన్న మన దేశ ఎంబసీ అధికారులతో మాట్లాడి అక్కడి పోలీసుల చెర లో ఉన్న ఈశ్వర్ ఆచూకీ కనుగొని స్వదేశానికి రప్పించారు నా యొక్క భర్త ఇక్కడికి రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తూ రెండు ట్రాక్టర్ పట్టివేత

**మోర్తాడ్ నవంబర్ 25(ప్రజా జ్యోతి )** మండలంలోని భట్టాపూర్ గ్రామ శివారులో పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తు వర్షా కొండ గ్రామ దిశగా వెళ్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను టీజీ16టి 4006 టీఎస్23బి 5755లను పట్టుకొని విచారణ చేపడుతున్నామని ఎర్గట్ల ఎస్సై పి రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భట్టాపూర్ గ్రామ శివారులో పెద్దవాగు నుండి సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని ట్రాక్టర్లను నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.

## ఆరవ వాడు మెంబర్ బరిలో నరేందర్ గౌడ్



వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 25 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన నాలాచెరువు నరేందర్ గౌడ్ గత దశాబ్దం కాలంగా బహుజన సిద్ధాంతం, బీసీ రాజ్యాధికార స్థాపన కోసం కృషి చేస్తున్నారు. ఢిల్లీలో వరుసగా బీసీ సమస్యలను ప్రస్తావిస్తూ, బీసీల జనాభా అనుపాతానికి ఎదురు నిజమైన రాజకీయ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన నిరంతరం పోరాడుతున్నారు. గంపెడు శాతం ఉన్న బీసీలు ఇంకా జెండాలు మోసే కూలీలుగానే, అగ్రవర్ణాల బానిసలుగానే మిగిలిపోవడం బాధాకరం" అంటూ నరేందర్ గౌడ్ తాజాగా వ్యాఖ్యానించారు. బీసీలు మేల్కొని రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తేనే భావితరాలకు న్యాయం చేకూరుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. విద్యావంతుడైన నరేందర్ గౌడ్ ఇప్పటివరకు అనేకమంది యువతను విదేశీ ఉద్యోగాలకూ చేర్పించి సహకరించారు. తాను గెలిస్తే ప్రతి సంవత్సరం కనీసం 100 మంది విద్యార్థులు, విద్యార్థినులకు ఉచిత హోటల్ మేనేజ్మెంట్, మహిళా నర్సింగ్ వంటి కోర్సులు అందిస్తూ, 20,000 వేతనంతో 5 స్టార్ హోటల్స్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తాను అని ఆయన హామీ ఇస్తున్నానన్నారు.అదే విధంగా దోచుకో%-%దంచుకో%-%పంచుకో అనే రాజకీయాలకు తాను పూర్తిగా వ్యతిరేకమని నరేందర్ గౌడ్ స్పష్టం చేశారు. తాను గెలిస్తే యువత భవితవ్య రూపురేఖలు మారుతాయన్న నమ్మకం ప్రజల్లో, ముఖ్యంగా యువతలో కనిపిస్తోంది.

## కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడుని కలిసిన కాంగ్రెస్ నాయకులు



హత్నూర ప్రజాజ్యోతి నవంబర్25 తెలంగాణ కాంగ్రెస్ అధినేత పిసిసి అధ్యక్షుడు మంగళవారం నాడు శివంపేట దేవాలయం విచ్చేసిన సందర్భంగా హత్నూర మండలం చెందిన దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్ దౌల్తాబాద్ మాజీ ఉప సర్పంచ్ ఎల్లమ్మ గూడెం దుర్గం గౌడ్. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి. మండల మైనార్టీ నాయకుల అజీజ్. రాష్ట్ర మైనార్టీ నాయకుడు మమ్మద్ఆకీమ్ వీరితోపాటు మమ్మద్ కాంగ్రెస్ నాయకులు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు. రాష్ట్ర నాయకులు ఆవుల రాజు రెడ్డి కూడా శాలువాతో వారు సన్మానించారు. అనంతరం మండలంలోని రిజర్వేషన్ సమస్యను వారి దృష్టి తీసుకెళ్లారు. మండలానికి నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి చేయాలని పలు సమస్యలపై వారు దృష్టి తీసుకెళ్లారు.

## ప్రజా పాలన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



జహీరాబాద్, నవంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ ) ప్రజాపాలన ఇందిరా మహిళ శక్తి పథకం భాగంగా న్యాల్కల్ మండలంలోని మామిడిగి గ్రామంలో డ్వాక్రా గ్రూప్ మహిళ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం గ్రామ పంచా యతీ కార్యాలయంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచా యతీ కార్యదర్శి గౌస్ గ్రామానికి సంబంధం చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్య యువ నాయకుడు పాశం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పంచటానికి సిద్ధంగా ఉందన్నారు. గ్రామంలో 48 డ్వాక్రా సంఘా ల%శీ%దరికీ చీరలు అందుబాటులో ఉ న్నాయని ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, చింత జగన్నాత్ రెడ్డి, సంజీవరెడ్డి, పాషా మియ్య, చేర్ల దావీదు, సంఘం సభ్యులు బి ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### – హౌసింగ్ డివిజనల్ ఇంజనీర్ కవితా స్రవంతి



గజ్వేల్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి) ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డివిజనల్ ఇంజనీర్ కవితా స్రవంతి అన్నారు.నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయం,బిల్లుల విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలి అని పేర్కొన్నారు.జగదేవపూర్ మండలం నిర్మల్ నగర్లో ఇందిరమ్మ హౌసింగ్ నిర్మాణ పనులను హౌసింగ్ డివిజనల్ ఇంజనీర్ కవితా స్రవంతి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమెతో పాటు ఎంపీడీవో రామిరెడ్డి పర్యటించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను,ఇప్పటికే పూర్తయ్యిన వినియోగదారుల ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి బిల్లుల విడుదల,పనుల పురోగతి,ఎదురయ్యే సమస్యలు గురించి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా డీఈ కవితా స్రవంతి,ఎంపీడీవో రామ్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు కట్టుబడి ఉ ంది.ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సహాయం,బిల్లుల విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలి అని పేర్కొన్నారు.ఆమె గ్రామంలో కొంతమంది లబ్ధిదారులు ఇప్పటికే పనులు పూర్తి చేసి గృహ ప్రవేశం చేసిన ఇళ్లను పరిశీలించి, వారి వద్ద బిల్లుల విషయమై ఆరా తీసి, సంబంధిత శాఖలతో మాట్లాడి తక్షణ పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. పర్యటనలో హౌసింగ్ ఏఈ విశాఖ, ఎంపీఓ కాజా మొహినుద్దీన్, అలీరాజిపేట మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, నిర్మల్ నగర్ మాజీ ఉపసర్పంచ్ పద్మారావు, పంచాయతీ కార్యదర్శి మమత, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ మోసం చేసింది

### – స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చెయ్యాలి – మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి







మెదక్( ప్రజాజ్యోతి ) నవంబర్ 25: బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీసీలకు వివరించాలని పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, పార్టీ నాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ 42% చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఈ రిజర్వేషన్ ప్రక్రియలో 20% కూడా సరైన పద్ధతిలో జరగలేదన్నారు. కామారెడ్డి డిక్లేషన్ మీటింగ్లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇబ్బంది చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆరోపించారు.ఈ రిజర్వేషన్ ఏ రకంగా చేశారు ,ఏ కమిషన్ ద్వారా చేసారని వివరాలు బయట పెట్టాలన్నారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఎందుకు బయట పెట్టలేరని ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రక్రియ చేసిన వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నిన్న వచ్చిన రిజర్వేషన్ సరైన పద్ధతిలో చేయలేరన్నారు. చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో ఒక బీసీ వార్డ్ మెంబర్ కూడా రిజర్వేషన్ రాలేదు అన్నారు. అదేవిధంగా శంకరంపేట్ మండలం రుద్రారం గ్రామంలో ఒక బీసీకి కూడా రిజర్వేషన్ వార్డ్ మెంబర్ రాలేదన్నారు. పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ వచ్చిందన్నారు , అదేవిధంగా కొత్త లింగాయపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ మాత్రమే వచ్చింది, నర్సింగ్ మండలం జప్తిశివనూర్ గ్రామంలో ఒక బీసీ రిజర్వేషన్ వచ్చింది. ఈ రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా అన్ని గ్రామాలలో సరైన పద్ధతిలో రిజర్వేషన్ జరగలేదు. ఏదో ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు డిక్లర్ చేశారు. ప్రజలపై సిద్ధ శుద్ధి లేని ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ తీవ్రమైన అన్యాయం చేసి ఏదో ఎన్నికలు పెడుతున్నామంటే పెడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతీ నాయకుడిపైనా ఉందని, ప్రతీ గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారు.ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం అన్నివిధాలా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు విశ్వం ఆర్కే శ్రీనివాస్ భీమరి కిషోర్,మాయ. మల్లేశం, మెదక్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,పట్లోరి. రాజు, విష్ణువర్ధన్ రెడ్డి,పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం: మాది ఎమ్మెల్యే

### – మహిళా ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది – ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు





మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 25: పాపన్నపేట మండలం పొడిచాన్ పల్లి రైతు వేదికలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనస భ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు ,ఇందిరా మహిళ శక్తి చీరలు,తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు.మహిళలు ఒకేపనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కల్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు వడ్డీ లేని రుణాల రాయితీ కింద 30 కోట్ల 50 లక్షలు చెక్కును అందించడం జరిగింది అన్నారు ఈరోజు ప్రత్యేకంగా 11 వేల మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు 8.89 కోట్లు వడ్డీరాయితీ అందించామన్నారు మహాలక్ష్మి పథకం కింద 04 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా 100 కోట్ల రూపాయలు మహిళలు లబ్ది పొందడం జరిగిందన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సౌకర్యం పై 28 కోట్ల 65 లక్షల రూపాయలు లబ్ధిదారుల జీరో అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపీడీవో విష్ణువర్ధన్, ఎంపీ ఓ శ్రీశైలం ,ఏపీఎం రాజు, పాపన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ , ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు వస్తున్నాయని చీరల పంపిణీ

### – చీర ఖర్చు 150 ప్రచారం ఖర్చు 200 – మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్



కొడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్25 స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన కొడిపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచిన బతుకమ్మ పండగ కు హిందువులకు రంజాన్ కు మైనారిటీలకు, క్రిస్టమస్ కు క్రిస్టియన్లకు గౌరవించి పేదల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వం హయాంలో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తేప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నిటిని విస్మరించి ఇందిరమ్మ పేరా చీరల పంపిణీ చేయడం ఇంతవరకు సమంజసమన్నారు.స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టడానికి చీరలను పంపిణీ చేస్తుందని అన్నారు.అందించే చీరలు కేవలం డ్వాక్రా మహిళల కే అందిస్తే మిగతా వారి పరిస్థితి ఏంటని వారిని ప్రభుత్వం అవమానించినట్టు కాదా అని అన్నారు డ్వాక్రా మహిళల్లోనూ కొంతమందికే చీరలు వస్తున్నాయని మహిళలు మండిపడుతున్నారని అన్నారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా నిరంతరంగా చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. నాడు చీరలను చూసి వ్యంగంగా మాట్లాడిన వారు నేటి చీరలను చూసి ఏం మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. చీరల ఖర్చు 150 అయితే దాని ప్రచారం చేసే ఖరిదు 200 అవుతుందని ఎద్దేవా చేశారు. యూనిఫామ్ మాదిరిగా చీరలు ఉ న్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం గోరంత దానికి కొండంత ప్రచారం చేస్తున్నారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీలను తుంగలో తొక్కి రోజుకో నాటకమాడుతుందని ప్రభుత్వాన్ని దిగబట్టారు. మహిళలకు 2500 , తులం బంగారం, మహిళలకు స్కూటీ ఇస్తానని చెప్పి మాట తప్పి చీరలు పంచుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసినప్పటికీ స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి సాగుతో మేలైన దిగుబడి

### – తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ





అందోలు, నవంబర్25, (ప్రజాజ్యోతి): 'అధిక సాంద్రత సాగు విధానం'లో పత్తి సాగు చేయడం ద్వారా రైతులు మేలైన దిగుబడి రాబట్టవచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ అన్నారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి గ్రామంలో అధిక సాంద్రత విధానంలో సాగు చేసిన పత్తి ప్రదర్శనలపై సోమవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగుపేట వారి ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. రైతు పీరారెడ్డి తన వ్యవసాయ భూమిలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన పత్తి పంటపై నిర్వహించిన క్షేత్ర దినోత్సవము సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అధిక సాంద్రత సాగు పద్ధతిలో వేసిన పత్తి పంట గురించి రైతులతో చర్చిస్తూ సాధారణ పద్ధతిలో సాగు చేసిన పత్తి పంట దిగుబడి కంటే, అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన పత్తి పంట దిగుబడి అధికంగా ఉంటుందని అన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం ద్వారా నిర్దేశించిన సాగు భూమిలో మొక్కల సంఖ్య పెరిగుతుందని అన్నారు. ఒక ఎకరానికి 22,222 నుండి 25,000 మొక్కలు పెంచుకోవచ్చు. పంటకాలము తక్కువ కావడం వల్ల ఒకేసారి కాతకు వస్తుందని అందువల్ల పంట తొందరగా చేతికి వస్తుందన్నారు. ఈ విధానం ద్వారా పంట గులాబి రంగు తెగులు, కాయ తొలుచు పురుగు బారి నుండి తప్పించుకొని అధిక దిగుబడి వస్తుందని, తద్వారా రైతులు మంచి ఆదాయాన్ని పొందవ చ్చు అని తెలిపారు. ఈ పద్ధతిలో సాగు చేసిన రైతులు మాట్లాడుతూ తాము అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన పత్తిలో పూత,కాత బాగా వచ్చిందని రైతులు తన సాగు అనుభవాలను మిగతా రైతులతో పంచుకున్నారు. అధిక సాంద్రత పద్ధతిలో రైతులు మొదటి పంట పూర్తికాగానే రెండవ పంట కూడా విత్తుకొనుటకు ఆస్కారం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్, యంగ్ ప్రొఫెషనల్-2 రేఖా మనోజ్, యంగ్ ప్రొఫెషనల్-1 కే.ఆకాష్, వేద సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ బాలాజీ, గ్రామ రైతులు శివాజీ రావు, కిషన్ రావు, మధు, బసి రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుకను

## తరలిస్తే ఉపేక్షించేది లేదు

### తహసీల్దార్ శ్రీనివాస్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మండలంలో అనుమతీ లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదని తహసిల్దార్



శ్రీనివాస్ హెచ్చరించారు. మండల పరిధిలోని కాలేశ్వరం పరిసర ప్రాంతాల్లో కృత్రిమ ఇసుక తయారీనీ అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఇసుకను తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి సెక్షన్లతో కూడిన కేసులు నమోదు చేస్తామని 'ప్రజాజ్యోతి'తో తెలిపారు.

## బెతెల్ గాస్పల్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో చిల్డ్రన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథులుగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీఉపాధ్యక్షులు,మాజీ మూడవ వార్డు మెంబర్ గుత్తా వెంకట్ రెడ్డి,హయత్ నగర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చాగంటి విజయ్ విచ్చేసి విద్యార్థులకు వారి చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు 30 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేయడంతో పాటు బావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు భోజన వసతి కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువులో రాణిస్తూనే మరోవైపు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుకునేలా హయత్ నగర్ బెతెల్ గాస్పల్ సంస్థ నిర్వాహకులు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ తరుణ్, ఆడమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన కాషాయ ధ్వజారోహణం

**హిందూ వాహిని కొడంగల్ శాఖ ఆధ్వర్యంలో**





**కొడంగల్ నవంబర్ 25 ప్రజాజ్యోతి :** కోడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధనోపు పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతన కాషాయ ధ్వజారోహణం హిందూ వాహిని నాయకులు సూరారం రాకేష్, లోంటే భాను ప్రకాష్ భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేష్ ఏబీవీపీ టౌన్ అధ్యక్షుడు మెక్కం నిఖిల్, హరి రాథోడ్ తదితర సభ్యులతో కలిసి నూతన కాషాయజా ధ్వజారోహణం గావించారు. అనంతరం హిందు వాహిని నాయకుడు సూరారం రాకేష్ మాట్లాడుతూ అయోధ్యలో ధ్వజారోహణం.. రామ మందిరంపై కాషాయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ అయోధ్యానగరిలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ తర్వాత మళ్లీ అలాంటి పవిత్రమైన, చరిత్రాత్మక ఘట్టం మొదలైంది. మంగళవారం ఆయోధ్య రామమందిరంలో ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ రామ మందిరంపై కాషాయ జెండా ఎగురవేశారు. అనంరతం అయోధ్యానగరిలో చరిత్రత్మాక ఘట్టమైన రామమందిరంపై జెండాను ప్రధాని మోదీ ఎగరవేశారు. ఆలయపనుల ముగింపునకు గుర్తుగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ఉదయం 11గంటల 58 నిమిషాలకు ప్రధాని మోదీ రామ మందిరంపై కాషాయ జెండా ఎగురవేశారు. ఆలయ నిర్మాణం పూర్తితో, సాంస్కృతిక వేడుకలు జాతీయ ఐక్యత క కొత్త అధ్యాయానికి నాంది పలికేలా ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంతో అయోధ్య రామ మందిర నిర్మాణ పనుల్లో చివరి ఘట్టం పూర్తయినందున కొడంగల్‌లోని శ్రీ సీతా రాం బంటు అంజనీ సుతుడు ఆంజనేయ స్వామి పడమటి ఆంజనేయ స్వామి సిద్ధనంపులో మధ్యాహ్నం 12 గంటల పది నిమిషములకు నూతన కాషాయ ధ్వజారోహణం గావించడం జరిగిందని కాషాయ ధ్వజం సనాతన ధర్మానికి, విజయానికి చిహన్నమని తెలిపారు కార్యక్రమంలో పలువురు హిందూ వాహిని సభ్యులు, తదితర హిందూ సంఘాల నాయకులు సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైల్స్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

- అలసత్వం లేకుండా విధులు నిర్వహించండి
- పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని (డిపిఒ) వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్, డీసీఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, సైబర్ క్రైమ్ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందితో, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి పనితీరును, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణను, భాద్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా వివిధ సెక్షన్ల పరిధిలో ఉన్న ఫైల్స్ ఏవీ పెండింగ్ లో ఉంచకూడదని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు గాని, శాఖాపరమైన సమస్యలు గాని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనవసరమైన జాప్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని. ప్రతి ఫైల్ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని ఎస్పీ తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చేప పిల్లల పంపిణీ

**రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**





**వికారాబాద్ ప్రతినిధి, నంబర్ 25( ప్రజాజ్యోతి) :** మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పెద్ద మొత్తంలో చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండలం నందివాగు చెరువులో చేప పిల్లల విడుదల, మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాల్లో 3 కోట్ల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సభాపతి చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సభాపతి మాట్లాడుతూ... మత్స్యకారుల కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. నంది వాగు చెరువులో లక్ష 92 వేల చేప పిల్లలను వదలడం జరుగుతుందని సభాపతి తెలిపారు. మత్స్య సహకార సంఘ భవనాలకు తన వంతు కృషి చేస్తానని సభాపతి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని సభాపతి తెలిపారు. అరులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా అరులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఆడపడుచును గౌరవించుకునే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రహదారులకు ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆర్ అండ్ బి ద్వారా 554 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా160 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ... మహిళా మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘంలో వందకు 100 సభ్యత్వం కలిగి ఉండాలని ఆయన సూచించారు. మత్స్య సహకార సంఘంలో ఉన్న సభ్యులు అకాల మరణం చెందినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందిస్తుందని ఆయన తెలిపారు. మత్స్య సహకార సంఘాలకు స్వంత భవనాలు ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, మండల ప్రత్యేక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ రవిందర్ , ఎంపీడీఓ సృజన, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి , నందీవాగు చెరువు చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులలో రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేస్తాము

- బోయినపల్లి సంజీవయ్య కాలనీలో రోడ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న బానుక నర్మద





**బోయినపల్లి, నవంబర్ 25. (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు ఒకటవ వార్డులోని సంజీవయ్య కాలనీలో నిర్మిస్తున్న రోడ్ నిర్మాణ పనులు రెండు రోజులలో పూర్తి చేస్తామని కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద పేర్కొన్నారు. సంజీవయ్య కాలనీలో గత కొంత కాలంగా రోడ్డు రోడ్ నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ ప్రాంతంలో సమస్య ఏర్పడింది. ఈ క్రమంలో స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు బోయినపల్లిలోని ఒకటో వార్డ్ సంజీవయ్య నగర్ కాలనీ చిన్న తోకట్ట లో సుమారు 6 లక్షల బోర్డు నిధులతో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి హాజరైన కంటోన్మెంట్ బోర్డ్ సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా పనులను ప్రారంభించారు. ఈ సందర్భాంగా స్థానిక వాసులతో సమస్యలు ఆమె అడిగి తెలుసుకున్నారు నూతనంగా కొన్ని డ్రైనేజ్ లైన్లు కావాలని స్థానికులు ఆమెకు విజ్ఞప్తి చేసారు. ఈ ప్రాంతంలో నిరుపయోగంగా వున్నా మరుగుదొడ్లు సమస్యగా ఉన్నాయి అని తెలిపారు స్పిందించిన ఆమె వీలైనంత త్వరిత గతిన మరుగుదొడ్లని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఒకటో వార్డ్ బిజెపి అధ్యక్షులు జైపాల్ రాకేష్ సింగ్ బిజెపి వార్డ్ కోశాధికారి దత్తాత్రేయ నామాజీ మహిళా నాయకురాలు అనిత, స్థానిక సంజీవయ్య నగర్ కాలనీ అధ్యక్షులు దాసరి అశోక్, సోషల్ వర్కర్ రామారావు, జైహింద్, స్థానిక మహిళలు బస్తి వాసులు పాల్గొన్నారు.

## ఫోర్-కే థియేట్రికల్ కోసం 'కొదమ సింహం' పునరుద్దరణ

**హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** భారతదేశ సినిమా వారసత్వాన్ని సంరక్షించడానికి పోస్ట్-ప్రొడక్షన్‌లో ప్రపంచ అగ్రగామి అయిన ప్రసాద్... తెలుగు క్లాసిక్ కొదమ సింహం పూర్తి ఫోర్ కే పునరుద్ధరణ, రీమాస్టర్‌ను పూర్తి చేసినట్లు ప్రసాద్ గ్రూప్ డైరెక్టర్, సీటీవో అభిషేక్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి నేతృత్వంలోని 1990 కౌబాయ్-యాక్షన్ ఎంటర్‌టైనర్ థియేటర్లలోకి తిరిగి వస్తుందన్నారు. ఆధునిక సినిమా ప్రమాణాలకు అనుగుణంగా ఒరిజినల్‌ను గౌరవించేలా రూపొందించబడిన సహజమైన దృశ్య, ఆడియో ప్రదర్శనతో ఈ ప్రాజెక్ట్ కోసం ప్రసాద్ తన ఎండ్-టు-ఎండ్ పునరుద్ధరణ వర్క్‌ఫ్లోను అమలు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవం



**ఎల్బీనగర్, నవంబర్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సోదర సమానులు పోచబోయిన సురేష్ యాదవ్ ఆహ్వానం మేరకు, వారి నివాసంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవంలో జక్కిడి రఘువీరారెడ్డి పాల్గొనడం జరిగింది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరంగా, కన్నుల పండుగగా జరిగిన ఈ పూజా మహోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తూ, ప్రజలందరిపై ఆ అయ్యప్ప స్వామి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు కుటుంబ సభ్యులు బంధువులు అధికంగా పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హత్నూర, ప్రజాజ్యోతి నవంబర్ 25 :** తెలంగాణకాంగ్రెస్ అధినేత పిసిసి అధ్యక్షుడు మంగళవారం నాడు శివంపేట దేవాలయం విచ్చేసిన సందర్భంగా హత్నూర మండలం చెందిన దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్ దౌల్తాబాద్ మాజీ ఉప సర్పంచ్ ఎల్లమ్మ గూడెం దుర్గం గౌడ్. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి. మండల మైనార్టీ నాయకుల అజీజ్. రాష్ట్ర మైనార్టీ నాయకుడు మమ్మద్ఆకీమ్ వీరితోపాటు మమ్మద్ కాంగ్రెస్ నాయకులు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు. రాష్ట్ర నాయకులు ఆవుల రాజు రెడ్డి కూడా శాలువాతో వారు సన్మానించారు. అనంతరం మండలంలోని రిజర్వేషన్ సమస్యను వారి దృష్టి తీసుకెళ్లారు. మండలానికి నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి చేయాలని పలు సమస్యలపై వారు దృష్టి తీసుకెళ్లారు

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- డిసిఎంఎస్ చైర్మన్ బాల్రెడ్డి



**యాలాల, నవంబర్ 25 ప్రజాజ్యోతి :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఏంసి చైర్మన్ బాల్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన యాలల మండల పరిధిలోని ముద్దయిపేట్, ముకుందాపూర్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బాల్రెడ్డి మాట్లాడుతూ.. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సక్రమంగా కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు జక్కేపల్లి మొగలప్ప, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ మక్బూల్ మృతి..

- కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సంతాపం





**పరిగి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, క్యాంటీన్ మక్బూల్ గా పేరొందిన సయ్యద్ మక్బూల్ అహ్మద్ (78) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే ప్రాంతంలో విషాదం నెలకొంది. మంగళవారం జరిగిన అంత్యక్రియలలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహ్మూద్ అలీ పాల్గొని సయ్యద్ మక్బూల్ కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి ప్రాంతంలో వ్యాపార రంగంలో సయ్యద్ మక్బూల్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అనేక మందికి ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. సయ్యద్ మక్బూల్ మృతి పరిగి ప్రాంతానికి పెద్ద లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం, ఓర్పు కలగాలని ఆకాంక్షించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవికుమార్, నయీం, మసరత్ తదితరులు వున్నారు.

## ఆధార్‌లో పేరు తప్పుగా నమోదు కావడంతో విద్యార్థికి ఇబ్బందులు

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 2 లో నివసిస్తున్న ధూపం మధు కుమారుడు ధూపం నగేష్ విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ క్రమంలో విద్యార్థి ఆధార్ కార్డులో ధూపం నగేష్ కు బదులుగా ధూపం నరేష్ గా ప్రింటు కావడంతో విద్యార్థికి తాను విద్యను అభ్యసిస్తున్న విద్యాసంస్థలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థి తండ్రి మధు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ చూపి ఆధార్ కార్డులో తన కుమారుడి పేరును ధూపం నగేష్ గా మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు

- జిల్లాలో 9232 సంఘాల ఖాతాలలో రూ.7.38 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 25(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం జిల్లాలో 9,232 స్వయం సహాయక సంఘాల మహిళలకు 7.38 కోట్ల రూపాయలు జులై , 2025 వరకు వడ్డీ లేని రుణాలు ముఖ్య మంత్రి చేతుల మీదుగా విడుదల చేయగా మంగళవారం స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పరిగి 2781 సంఘాలకు 2.23, కోడంగల్ 1,101 సంఘాలకు 0.84, తాండూర్ 2,113సంఘాలకు 1.77, వికారాబాద్ 2,664 సంఘాలకు 2.20 కోట్ల రూపాయలుల, నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.

## ఘనంగా ఏడుగుడుల దేవాలయం వార్షికోత్సవం

- బోయినపల్లి ఏడుగుడుల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మహేశ్వరరెడ్డి





**బోయినపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి) :** బోయినపల్లి చిన్న తోకట్ట లో గల ఏడుగుడుల దుర్గామాత దేవాలయం వార్షిక మహోత్సవం మంగళవారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని నిర్మాణము చేపట్టి 37 సంవత్సరాలు పూర్తి చేసుకుని 38 లోకి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి అర్చన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వేదపండితులవేద మంత్రాలతో ఆలయం లో ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. ఈ సందర్భాంగా దుర్గామాత అమ్మవారు ప్రత్యేక అలనాకారణ లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. వార్షికోవత్సంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కంటోంమ్నెట్ బోర్డుమాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి హాజరై పూజలు చేసి ఆలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా కమిటీసభ్యులు ఆయనను సత్కారించారు. కార్యక్రమంలో ఆలూరి వెంకటేష్ యాదవ్, అల్లం శుభాష్, అల్లం విష్ణు, బాల మల్లేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐస్‌క్రీమ్ డోనట్‌లను ప్రారంభించిన అరుణ్ ఐస్‌క్రీమ్

**హైదరాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :** ఈ సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్ నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్, పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్ ను పరిచయం చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి సానుకూల స్పందన లభించిందని న్నారు. ఇటీవల అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునః రూపకల్పన చేసినట్లు తెలిపారు. కొత్త క్రాఫ్టింగ్ అనుభవాలను అందించడంలో నిబద్ధంగా ఉందని అన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక లాభాలు..

**ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగాపనిచేయాలి..**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే**

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 25( ప్రజాజ్యోతి) ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అత్యధిక లాభాలు గడించవచ్చని ఒకసారి పంట సాగు చేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పేర్కొన్నారు. ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాలు కార్యదర్శులకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి జిల్లాలో 3000 ఎకరాల్లో రైతులు ఆయిల్ ఫామ్ తోటల సాగు చేపట్టేలా కృషి చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై కలెక్టరేట్





ఆడిటోరియంలో జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గాల సభ్యులు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల పెంపకంతో అత్యధిక లాభాలు గడించవచ్చని తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు పెద్ద సంఖ్యలో రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సహకార సంఘం పరిధిలో ప్రభుత్వం విధించిన టార్గెట్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ తోటల పెంపకం చేపట్టాలని సూచించారు. నాలుగు నెలల లోపు జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటల సాగు ప్రారంభమయ్యేలా చూడాలని అందరూ సమిష్టిగా టార్గెట్ రీచ్ కావాలని కోరారు. వన్ టైం ఇన్వెస్ట్మెంట్ పంట ఆయిల్ ఫామ్ తోటల పెంపకం అని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వల్ల లాభాలు సాగు.. అంతర పంటల సాగు తదితర వివరాలపై ఉద్యానవనం శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఒక్కసారి పంటను సాగు చేస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తూనే ఉంటుందని అధిక లాభాలు గడించవచ్చని వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యానవనాధికారి కమలాకర్ రెడ్డి వివిధ ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు కార్యదర్శులు వ్యవసాయ ఉద్యానవన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ


జగిత్యాల రూరల్, నవంబర్25,ప్రజాజ్యోతి జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరల పంపిణీ చేసిన డి



సి సి అధ్యక్షులు గాజేంగి నందయ్య గ్రామ పంచాయతీ అధికారులు , మరియు ముఖ్య నాయకులు , మహిళ సంఘాల అధికారులు.

## వివాహిత మహిళ ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి కి చెందిన అ %శీ%దే నీరజ భర్త దేవరాజు వివాహిత మహిళా ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు తెలిపారు .తన భర్త గల్ఫ్ దేశంలో ఉంటున్నట్లు సమాచారం నీరజకు ఒక బాబు ఉన్నాడు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర నాయకున్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

తిమ్మాపూర్ నవంబర్ 25 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామనికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి



అత్తమ్మ అయినటువంటి గవ్వ మణెమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ మంగళవారం మహాత్మా నగర్ కు వచ్చి భాధిత కుటుంబ సభ్యులను, ఇనుకొండ అశోక్ రెడ్డి ని పరామర్శించారు. మృతి కి కారణమైన వివరాలు తెలుసుకున్నారు.కేంద్ర మంత్రి వెంట బీజేపీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,మాజీ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, స్థానిక బీజేపీ కార్యకర్తలు ప్రేమ్ చంద్, శివారెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరూలుగా చెయ్యడమే ప్రభుత్వం లక్ష్యం.

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది.**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల టౌన్, నవంబర్ 25,ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడ్డ ప్రజపాలన ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీలేని రుణాల పంపిని కార్యక్రమం ప్రారంభం కు ఆయన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యం అతిథిగా హాజరయ్యారు.జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆద్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు. సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కు ముందు, స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం, పాలన విధానం వెల్లకట్టలేనిది అన్నారు. దేశంలో తొలి మహిళ ప్రధానిగా, ఉక్కు మహిళగా ఇందిరమ్మ ఖ్యాతి గడించిందన్నారు. ఇందిరమ్మ పాలనలో రాజ భరణాల రద్దు, గరిబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రతి గ్రామంలో చెప్పటారని, ప్రస్తుతం తిరిగి మళ్ళీ ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు



ప్రభుత్వం రు. 5 లక్షలు అందిస్తుండన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక, సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండే రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు. అప్పటి నుండి మొదలు నేడు ఇందిరమ్మ చీరెలా పంపిణి తో పండగ కళ రెట్టింపు అయ్యిందన్నారు. మహిళా కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. అలాగే పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ మహిళా సంఘాలకే. అప్పగించడం జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధి కి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి పురోగతి ఆధారంగా లక్ష రూపాయల వరకు రుణ సహాయం అందేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,డి ఆర్ డి ఓ రఘువరన్ గారు కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు గారు,మండల సమాఖ్య సభ్యులు సత్తవ్వ గంగా భవాని భాగ్య లక్ష్మీ సమత,నాయకులు నారపాక రమేష్ శీలం రమేష్ మారుతి ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## నందయ్య కి కోరుట్ల రేషన్ డీలర్ల ఘన సన్మానం

కోరుట్ల, నవంబర్ 25 ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పొలస నందయ్యకు కోరుట్ల రేషన్ డీలర్ల సంఘం



ఆత్మీయ సన్మానం చేసింది.రేషన్ డీలర్లు నందయ్యను శాలువా కప్పి, పూలదండతో సత్కరించారు

– డీలర్ల సమస్యలు పరిష్కరిస్తాను నందయ్య

ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నాకు తెలుసు.

బియ్యం సరఫరా ఆలస్యం, టెక్నికల్ లోపాలు, డోర్ డెలివరీ ఇబ్బందులు, నిల్వ సమస్యలు వీటన్నింటికీ ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కోసం కృషి చేస్తాను. డీలర్ల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది అని హామీ ఇచ్చారు.అలాగే జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి, గ్రామ స్థాయిలో కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేస్తానని అన్నారు.

– నందయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా అవ్వడం మాకు ఆనందం

– రేషన్ డీలర్ అధ్యక్షులు శంకర్

కోరుట్ల రేషన్ డీలర్ల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ నందయ్య కి జిల్లా అధ్యక్షునిగా నియమించబడడం మా అందరికీ ఆనందం. మా సమస్యలు గతంలో పలుమార్లు వినిపించినప్పటికీ పరిష్కారం కాని విషయాలు చాలానే ఉన్నాయి. నూతన జిల్లా అధ్యక్షుడిగా ఆయన ఎలాంటి సహకారం అందిస్తారన్న నమ్మకం మాలో ఉంది అన్నారు.డీలర్ల సంఘం నాయకులు నందయ్యకు అభినందనలు తెలుపుతూ జిల్లా అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు.

– డీలర్లతో ఆత్మీయంగా మాట్లాడిన నందయ్య

ఈ సందర్భంగా నందయ్య రేషన్ డీలర్లతో ఒక్కొక్కరితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రేషన్ షాపుల్లో సాంకేతిక సమస్యలు, స్టాక్ రాకలో ఆలస్యాలు, ధాన్యం, పిఓఎస్ యంత్రాలలో సమస్యలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. ఇవన్నీ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అధ్యక్షులు శంకర్, మగ్గిడి వెంకటి, ఎల్లంకి రమేష్, నూనె నవీన్, శ్రీపతి పరమేశ్వర్, గుడ్ల శ్రీనివాస్, ఆడెపు సతీష్, శ్రీమన్నారాయణ, తాటికొండ అశోక్, కుంచెం వెంకటేష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా ల రాష్ట్రీయ బాల స్వస్థియ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వ డాక్టర్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయి చంద్ర, డాక్టర్ సంధ్యారాణి ,మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల ఇంటి పరిసర ప్రాంతాలను శు భ్రంగా ఉంచుకోవాలని పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం బాగుంటేనే చక్కగా చదవగలమని ఆరోగ్యమే మహాభాగ్యం అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జల గంగాధర్, కళాశాల ఇన్చార్జి క్యాతం సత్యనారాయణ, వాసవిని పరశురాములు ,చెరుకు భూమక్క, నీరటి విష్ణు ప్రసాద్, కవిత, అనుముల రవిచంద్ర, వెల్దండ సౌమ్య,



అగోళం గౌతమి, ఫార్మసిస్ట్ అంజలి ,గౌరీ, ఆశా ఉద్యోగులు బోధ నేతరా సిబ్బంది విమల్ కుమార్ ,సుల్తానా, విద్యార్థులు పాల్గొని సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ల అందజేత


చొప్పదండి, నవంబర్ 25(ప్రజా జ్యోతి): చొప్పదండి శ్రీ జ్ఞాన సరస్వతి భజన మండలి సభ్యులకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఇటీవల కరీంనగర్ కళాభారతిలో జరిగిన మ్యూజికల్ గ్రూప్ ఆధ్యాత్మిక భజన మహోత్సవంలో 10 గంటల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. రికార్డుగా నమోదైన భజన కార్యక్రమం లో పాల్గొన్న దండే రమాదేవి, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి ,గాజుల రమాదేవి, గుర్రం పద్మ ,గుర్రం కవిత, భీమనాతిని విజయలక్ష్మి, పెంచగల రమాదేవి, మంద విజయ, ఉసిక జననీదేవి, శెట్టిపల్లి సరళ, పాత రమాదేవి, పెద్ద శారద ,కట్ల మల్లేశ్వరి, గుర్రం తిరుమల, సిరిపురం లావణ్య, అడిగొప్పల పద్మ ,అల్లం హరిత, బుర్ర లావణ్య, కళ్లెం లతశ్రీ, గుర్రం అరుణ ధ్రువీకరణ పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన సరస్వతి ట్రస్ట్ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు జగన్మోహన్, నవీన్,



ప్రైవేట్ విద్యాలయాల కరస్పాండెంట్లు ఆనంద్ రెడ్డి, లక్ష్మారెడ్డి లతోపాటు పంజాల శ్రీధర్ గౌడ్, డోలక్ రాజకుమార్, సంబోజి శేఖర్, దండే రవీందర్ ,గుర్రం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు అందజేత

పి.డి. కలిందిని. కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 25. (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. గంగారం గ్రామంలో. ప్రభుత్వం.



అందించిన. చీరలను. మంగళవారం రోజున. పిడి. కలిందిని. చేతుల మీదుగా. మహిళలకు. చీరలు. అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం. లవ కుమార్. శారద. వివో ఏలు. సుజాత సృజన. ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ల పై ఆరా తీసిన కేంద్ర మంత్రి

తిమ్మాపూర్ నవంబర్ 25( ప్రజా జ్యోతి ) స్థానిక సంస్థల ఎన్నికల కు సంబంధించి తిమ్మాపూర్ మండల రిజర్వేషన్ ల పై కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ఆరా తీశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అత్తమ్మ మృతి చెందిన సందర్భంగా మహాత్మానగర్ గ్రామానికి వచ్చిన కేంద్ర మంత్రి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తో మాట్లాడుతూ రిజర్వేషన్ ల పై,పోటీ చేసే



అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, మోసపూరిత గ్యారంటీ లపై బీజేపీ ముద్రించిన కరపత్రాలను,ప్రతీ బూత్ లో గడప, గడప కు అందేలా బూత్ అధ్యక్షుల ద్వారా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామ పంచాయతీ కి నిధులు ఎక్కువగా వస్తాయానే విషయాన్ని ప్రచారం చేయాలని పేర్కొన్నారు.అనంతరం నేరుగా హైదరాబాద్ పయనమయ్యారు.

## కిక్ బాక్సింగ్ పోటిల్లో గోల్డెన్ విజన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల టౌన్, నవంబర్ 25,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్లో జరిగిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కిక్ బాక్సింగ్ లోని వివిధ విభాగాలలో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మేడేళ్ళు



బ్రాంజ్ మెడల్స్ సాధించారు.ఈ పోటిల్లో గోల్డ్ మెడల్ సాధించిన మహేష్, అక్షయ, సదన్య ఆలాగే సిల్వర్ మెడల్ సాధించిన ముదస్సిర్ అహ్మద్, ముభాషరా బ్రాంజ్ మెడల్ సాధించిన నవీష్ణ, వర్షిత్, శ్రీనాథ్, ఆరుష్, మనోజ్ లను గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ మరియు కోచ్ సంతోష్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అలాగే జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి సెలెక్ట్ అయిన విద్యార్థులను కూడా ఈ సందర్భంగా అభినందించారు.

## హరిద్వార్ శాంతి కుంజ్ నుండి వచ్చినకళశానికి ప్రత్యేక పూజలు

జగిత్యాల టౌన్, నవంబర్25, ప్రజాజ్యోతి హరిద్వార్ శాంతి కుంజ్ నుండి జగిత్యాల పట్టణానికి వచ్చిన కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండల కేంద్రం లోని2025 నవంబర్ 30 న గొల్లపెల్లి లోని కళ్యాణమండపంలో జరగనున్న 108 కుండముల గాయత్రి మహా యజ్ఞం పురస్కరించుకొని మంగళవారం రోజున



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణేష్ మందిరానికి హరిద్వార్ శాంతి కుంజ్ నుండి వచ్చిన, కళశానికి ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వచ్చిన భక్తులందరి చేత పవిత్ర కలశాన్ని స్వహస్త్రాలచే మోయించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త విశ్వ హిందూ పరిషద్ పట్టణ ఉపాధ్యక్షుడు తవుటు రాంచంద్రం పవిత్ర కళశాన్ని తల పై పెట్టుకుని తీసుకొని వచ్చారు అలాగే తను మాట్లాడుతూ 108 కుండాల ఈ గాయత్రి మహా యజ్ఞానికి హిందూ బంధువులు అందరూ తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటగిరి శ్రవణ్ కుమార్,జిల్లా ప్రభాకర్ యాదగిరి మారుతి రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 25,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం టిఆర్ నగర్ కి చెందిన హసీనా బేగం,ఆఫ్రీనా సమీనా 2025 ఆగస్టు నెలలో మహారాష్ట్ర లో శుభ కార్యక్రమానికి వెళ్ళి ముకరంబాద్ వద్ద భారీ వరదల్లో చిక్కుకుని మరణించగా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున నష్ట పరిహారం మంజూరు చేయగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రావు,టి ఆర్ నగర్ మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా, మహేశ్వర్ రావు,కుసరి అనిల్,రాజ్ కుమార్,గంగారెడ్డి,కూతురు శేఖర్,మహేష్,అర్ ఐ భూమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడ్ల



శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెంజర్ల అంజవ్వకు 17,500 మరియు దాసారపు సత్తయ్యకు 15000 ,చెక్కును అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కె సాహెబ్, కాంగ్రెస్ నాయకులు రాజేశం, అందె బాబయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లీ వెంకట్ రెడ్డి ,ముద్ర కొల్లా సాయి ప్రేమ్ ,తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన

– కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని హెచ్ఓడిలకు వినతి

– పాల్గొన్న సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు



**సత్తుపల్లి నవంబర్25(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సంస్థ జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసి,జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ,నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో గని మేనేజర్లకు వినతిపత్రం ఇచ్చిన సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. ప్రైవేట్ పెట్టుబడి దారులు ,విదేశీ పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులు కార్మిక సంఘాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కార్మికులు అనేక పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కలరాస్తుందని తెలియజేశారు. కార్మికుడు పనిగంటలు పెంపు,ఉద్యోగ భద్రత,సమ్మె చేసే హక్కును కోల్పోవడం లాంటి అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా రేపు సాయంత్రం జరగబోయే అన్ని ఏరియాలలో జిఎం కార్యాలయాల వద్ద జరిగే కార్యక్రమాన్ని మన సత్తుపల్లి లో కూడా పెద్ద ఎత్తున సింగరేణి కార్మిక వర్గం పాల్గొనాలని, సింగరేణి ఐక్య కార్మిక సంఘాల కార్యచరణకు ప్రతి కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఫిట్ సెక్రటరీ నరసింహారావు, సిఐటియు నాయకులు సంపత్, కార్తీక్, టీబీజీకేఎస్ నాయకులు చంద్రశేఖర్, ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్, ఐ.వి రెడ్డి వివిధ కమిటీ నాయకులు చంద్రమౌళి, రిషీశ్వరరావు, దొడ్డేపల్లి రమేష్,పొట్టి కిరణ్, రషీద్,రాము,అస్గర్ ఖాన్, సీతారామరాజు,కిషన్ రావు,నరేందర్,అశోక్, రమేష్,నజీర్ ,బాజీ, అఫ్రోజ్ , శ్రీనివాసరావు , గోపి ,ఇతర ముఖ్య నాయకులు ,కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత

– సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 28వ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ , కుమ్మరి బజార్ లలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పోరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 చెక్కులకు మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 28 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిమెల భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల శ్రీనివాస్, జెట్టి లింగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకాల వీరభద్రం, మహమ్మద్ జహీర్, సుంకర సతీష్ వర్మ, బాశెట్టి నాగేశ్వరరావు, ఉప్పిరెడ్డి, గడుదుల వెంకటేష్, గంగరబోయిన రవి, పోతుల నరసింహారావు, నాగరాజు, బాబు, చిర్ర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లిలో చీరల పంపిణీ కార్యక్రమం



**కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి లో మంగళవారం ఇందిర మహిళా శక్తి సభ్యులకు పంచాయతీ కార్యదర్శి కె అనూష ఐసిడిఎస్ సి సి కె పద్మ వివో నూకల రాములమ్మ గ్రామ పెద్దల చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డ తర్వాత మహిళా అభివృద్ధే ప్రత్యేక ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో గత ప్రభుత్వం ఇచ్చిన చీరల కంటే నాణ్యతతో కూడిన చేనేత చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది, అలాగనే ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు రెండు వేల ఐదు వందలు జీవనోపాధి కొరకు ఇస్తూ మహిళా అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మహిళలందరూ ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతయ్య, బానోత్ నాగార్జున్, బుక్ కీపర్ నూకల సతీష్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఐసిడిఎస్ అధికారులు





**తల్లాడ, నవంబర్ 25 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామపంచాయతీలో అన్నారు గూడెం నాలుగో సెంటర్ లో సిడిపిఓ ఎసిడిపీఓ సూపర్వైజర్ సందర్శించారు. తల్లులకు మన ఇంటి ఆవరణంలో మనకు అనుకూలంగా ఉన్న ప్రదేశంలో ఆకుకూరలు కాయగూరలు పెరటిలో పెంచుకునే పండ్ల మొక్కలు ఎలా పెంచుకోవాలి అనే విషయం గురించి అంగన్వాడీ సెంటర్లో ఫ్రీ స్కూల్ విద్యా బోధన ఇంగ్లీష్ మీడియం నర్సరీ ఎల్కేజీ యూకేజీ పిల్లలకు ఇచ్చే వర్క్ బుక్స్ పిల్లలతో ఎలా రాయిస్తున్నారు తల్లులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి ఏసీడీపీఓ నవ్య రత్నమ్మ సూపర్వైజర్ సత్యవతి ఏఎన్ఎం విజయలక్ష్మి రాంబాయి పిల్లల తల్లులు పెద్దలు గ్రామస్తులు, ఆయా జ్యోతి పాల్గొన్నారు.

## ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా పెంచిన బస్సులు

– ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ సరిరాం



**సత్తుపల్లి నవంబర్25(ప్రజా జ్యోతి)** ఖమ్మం రీజియన్‌లో ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం తెలిపారు. మంగళవారం సత్తుపల్లి డిపో ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రాల దర్శన పేరుతో, పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని,భక్తులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాముల సౌకర్యం ఖమ్మం రీజన పరిధిలో అన్ని డిపోల నుండి బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్పలు వారు సూచించిన రూట్ ప్రకారం బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. యాత్ర దానం, దాతలు ముందుకు వచ్చినట్లయితే ప్రత్యేక బస్సులను ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. యాత్ర దానం విజయవంతం చేయడానికి దాతలు ముందుకు రావాలని, ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రయాణికుల రద్దీను బట్టి ఆయారూట్లలో బస్సుల సంఖ్య పెంచినట్లు ఆయన సందర్భంగా తెలిపారు. వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాదిపదికన బస్సులను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. సత్తుపల్లి బస్టాండ్ ను పరిశీలించారు. గ్యారేజీ సిబ్బందితో సమావేశమయ్యారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను డిపో మేనేజర్ ఊటుకూరి సునీత కు వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాగమయి

– కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయటమే సీఎం లక్ష్యం

– ఇందిరమ్మ చీరలతో అలరించిన డ్వాక్రా మహిళలు – ఏడాదికాలంలో 10 కోట్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ







**సత్తుపల్లి నవంబర్25(ప్రజా జ్యోతి)** కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యం అని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిద్దారం రోడ్ లో గల ఎమ్ ఆర్ గార్డెన్ లో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీతక్క,ఆనాటి నుండి ఇప్పటివరకు మహిళలకు ఎంతగానో చేయూతగా ఉన్నారని, ప్రమాద బీమా అందించి, రుణాలను మాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ కే దక్కిందని, మన నియోజకవర్గంలో 124 మందికి రుణమాఫీ చేసిన ఘనత సీతక్క వచ్చిన తర్వాతనే జరిగిందని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఏమీ లేవని,కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల అభివృద్ధి జరుగుతుందని, మహిళల కోసం బస్సులు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, చిన్న చిన్న వ్యాపారాలు, సోలార్ వడ్డీ లేని రుణాలను అందించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఏడాది కాలంలోనే సత్తుపల్లి నియోజకవర్గానికి వడ్డీ లేని రుణాలను 10 కోట్లు అందించిన ఘనత మన డ్వాక్రా మహిళలకు దక్కిందన్నారు. మహిళలు ఆర్థికంగా కుటుంబానికి చేయూతగా ఉండాలని, చిన్నచిన్న యూనిట్స్ ఏర్పాటు చేసుకొని, తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, పదిమందికి ఆదర్శంగా ఉండే విధంగా వ్యాపార అభివృద్ధి రంగంలో ముందు ఉండాలని తెలియజేశారు. మహిళలకు ఒక మహిళా మార్ట్ కావాలని సీఎం దృష్టికి తీసుకెళ్లానని, సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలో పరిష్కారం చూపుతానని అన్నారు. మహిళలకురూ.. 4,67,35,000 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలను డ్వాక్రా మహిళలు ధరించి ప్రత్యేక ఆకర్షణలు నిలిచారు. శాసన సభ్యురాలు అందరి సమక్షంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ ఏర్పడిన ఆనతి కాలంలోనే ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు,వడ్డీ లేని రుణాలు,ఉచిత బస్, బ్యాంక్ లింకేజ్ రుణాలు,పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టే బాధ్యత,మహిళా క్యాంటీన్ లు, వంటివి ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు ,ఏపీఎం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భాగం నీరజా, పసుమర్తి చందర్ రావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, యూనిస్, రామారావు, షరీఫ్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## సత్తుపల్లి సింగరేణిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన

– కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని హెచ్ఓడిలకు వినతిపత్రాలు అందజేత



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 24 – ప్రజాజ్యోతి:** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సంస్థ జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో గని మేనేజర్లకు వినతిపత్రం ఇచ్చిన సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ , కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. ప్రైవేట్ పెట్టుబడి దారులు , విదేశీ పెట్టుబడిదారులకు , పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులు కార్మిక సంఘాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని అదేవిధంగా కార్మికులు అనేక పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కలరాస్తుందని తెలియజేశారు. కార్మికుడు పనిగంటలు పెంపు , ఉద్యోగ భద్రత , సమ్మె చేసే హక్కును కోల్పోవడం లాంటి అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తంగా రేపు సాయంత్రం జరగబోయే అన్ని ఏరియాలలో జిఎం కార్యాలయాల వద్ద జరిగే కార్యక్రమాన్ని మన సత్తుపల్లి లో కూడా పెద్ద ఎత్తున సింగరేణి కార్మిక వర్గం పాల్గొనాలని , సింగరేణి ఐక్య కార్మిక సంఘాల కార్యచరణకు ప్రతి కార్మికుడు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , ఫిట్ సెక్రటరీ నరసింహారావు , సిఐటియు నాయకులు సంపత్ , కార్తీక్ , టీబీజీకేఎస్ నాయకులు చంద్రశేఖర్ , ఐఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ.వి రెడ్డి వివిధ కమిటీ నాయకులు చంద్రమౌళి , రిషీశ్వరరావు , దొడ్డేపల్లి రమేష్ , పొట్టి కిరణ్ , రషీద్ , రాము , అస్గర్ ఖాన్ , సీతారామరాజు , కిషన్ రావు , నరేందర్ , అశోక్ , రమేష్ , నజీర్ , బాజీ , అఫ్రోజ్ , శ్రీనివాసరావు , గోపి , ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

– పత్రాలను తగలబెట్టిన జేఏసీ సంఘాలు – మేనేజర్ మురళికి మెమొరండం అందజేత



**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 25 – ప్రజాజ్యోతి:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకోని వచ్చి కార్మికులు హక్కులను కాల రాస్తుంది. కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త కోడ్స్ ను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ నాలుగు కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ రోజు 25న వెంకటేష్ ఖనీ కోల్ మైన్ లో నాలుగు లేబర్ కోడ్స్ పత్రాలను తగలబెట్టడం జరిగింది, అనంతరం మేనేజర్ మురళి కి మేమోరాండం ఇవ్వడం జరిగింది. అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలపడం జరిగింది. ఈ నెల 26 ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం 3.30కు సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయుసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్యనాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు పిట్ సెక్రటరీ ఏం ఆర్ కే ప్రసాద్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సిఐటియు నాయకులు శ్రీరామ్మూర్తి ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు గడప రాజయ్య, గోపు కుమార్, విప్లవ కుమార్, హీరోలాల్, విజయ్, జీఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, వసంత్, మంగన్ రవి, రాజ్ కుమార్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## 19 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 19 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు.ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపించారు. అందులో నలుగురు మహబూబాబాద్ జిల్లా,14 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఒకరిని ఇతర విభాగానికి కేటాయిస్తు బదిలీ చేశారు.

## నేడు జాబ్ మేళా నిర్వహణ: జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

– మహిళా అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలి

– ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లాలోని నిరుద్యోగ మహిళలు (ఫీమేల్ అభ్యర్థులు) ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు నేడు ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 55 సంవత్సరాల వయస్సు గల మహిళలు మాత్రమే అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం 20 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల మహిళలు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9393566588 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా అధ్యక్షురాలిని కలిసిన ఖాజా గౌస్



**ఇల్లందు, నవంబర్ 25, ప్రజాజ్యోతి:** డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవీ ప్రసన్నను మంగళవారం కిసాన్ ఖేత్ నేషనల్ కో-ఆర్డినేటర్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మొహినుద్దీన్ కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అధ్యక్షురాలు సూచించినట్లు ఖాజా గౌస్ మొహినుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్. కృష్ణ పాల్గొన్నారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

**మొదటిపేజీ తరువాయి..**

భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై





కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు.తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు.తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

**మొదటిపేజీ తరువాయి..**

ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.




# గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదు

**గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదు,**

**వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది**

**100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద దేవి**

**వర్ధన్నపేట నవంబర్ 25, ప్రజా జ్యోతి:** వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించనున్న ఆసుపత్రికి భూమిపూజను కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, టీజీ క్యాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేని రవీందర్ రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కళ అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉప్పరపల్లి వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను



చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు వైద్యం కోసం ఎంజీఎం వెళ్లాల్సి వస్తుందని, వర్ధన్నపేట నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, డయాలసిస్ సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతుందని, కోర్టు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు హనుమకొండకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడారంగ బలోపేతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, త్వరలోనే నియోజకవర్గానికి స్టేడియం మంజూరు అవుతుందన్నారు. ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నారని, కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మహిళా కలెక్టర్ అయిన అనునిత్యం ప్రజల్లో ఉంటూ మెరుగ్గా పనిచేస్తున్నారని, వరంగల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రజలు సమీప ప్రాంతాల్లోనే నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, సిబ్బంది నియామకాలు అన్నింటినీ ప్రాధాన్యతతో అమలు చేస్తాం.

ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తాము. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది. ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు. జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, 1-2 సంవత్సరాలు ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, మెడికల్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ జిల్లా డి ఎం హెచ్ ఓ సాంబ శివరావు, డి సి హెచ్ రామ్మూర్తి, సూపర్డెంట్ నరసింహ స్వామి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ ఛైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మిర్యాలగూడ కు రాష్ట్ర వ్యాప్త గుర్తింపు : ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### ఎమ్మెల్సీ, కలెక్టర్ తో కలిసి పలుగ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంబోత్సవం

**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని





మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని పోరెడ్డి గూడెం, గూడూరు, గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ తమది చేతల ప్రభుత్వమని నిరూపిస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి కాకపోయినప్పటికీ, జూన్లో వర్షాలు వచ్చినప్పటికీ పో రెడ్డి గూడెం లో ఇండ్ల



ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించి సకాలంలో పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా చేసి ముందున్నామన్నారు. గృహప్రవేశాల కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆనందంతో కార్యక్రమంలో పాలుపంచుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లిందని, ఇదే అంశాన్ని క్యాబినెట్ లో కూడా ప్రస్తావించటం మిర్యాలగూడ కు గర్వకారణంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేద కుటుంబాలకు గౌరవమైన నివాసాన్ని ఇందిరమ్మ పథకం అందిస్తుందన్నారు. తక్కువ సమయంలో ఇల్లు నిర్మించుకోవడం చాలా గొప్ప విషయమని, పైలెట్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసిన కుటుంబాలను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులకు అందజేయడంలో విఫలమైందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నామన్నారు. అనంతరం వారు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డి ఆర్ డి ఎ పి డి శేఖర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

## ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్‌గా బీహార్

**మొదటిపేజీ తరువాయి..**

అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మంగళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశంలో కీలకంగా చర్చ జరిగినట్టు ఆయన చెప్పారు. డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయారీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎస్ తెలిపారు. న్యూఏజ్ ఎకానమీ కింద రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ వర్క్‌ప్లేస్‌గా బీహార్‌ను అభివృద్ధి చేయనున్నామని, ఈ లక్ష్య సాధనకు డెడికేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్టార్టప్ డొమైన్‌లో రాష్ట్రంలోని ప్రతిభావంతులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఒక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఐ డొమైన్‌లో కూడా బీహార్‌ను లీడింగ్ స్టేట్‌గా తీర్చిదిద్ద నున్నామని, ఇందుకు అవసరమైన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎస్ తెలిపారు. సోనెపూర్, సీతామర్హితో సహా 12 సిటీల్లో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మూతపడిన 9 చక్కెర మిల్లులను పునరుద్ధరించాలని, 25 కొత్త మిల్లలను ఏర్పాటు చేయాలని కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చీఫ్ సెక్రటరీ వివరించారు.

# జీహెచ్ఎంసీ సమావేశంలో గందరగోళం

**మొదటిపేజీ తరువాయి..**

చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా




వెళ్లారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో అంశాలపై చర్చ కంటే.. నేతల మధ్య వాగ్వాదమే ఎక్కువగా జరుగుతుంటుంది. ఈ విషయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంత మంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన ఆమె.. కొంతమంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో హుందాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు సూచించారు. మేయర్‌ను 'నువ్వు, నిన్ను, నీతో' అంటూ ఏకవచనంతో సంభోదించడం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో కొత్త వారికి మాట్లాడే అవకాశం ఇద్దామన్న మేయర్.. మాట్లాడే అవకాశం ఎవరికి ఇవ్వాలో మేయర్‌గా తానే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరికి మైక్ ఇవ్వాలో నాకు ఎవరూ చెప్పాల్సిన అవసం లేదన్నారు.

ప్రజలు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని.. సభలో అందరూ హుందాగా మెలుగుతూ ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఎవరికి వారు స్వతహాగా మాట్లాడుతారని.. పక్క వాళ్లు డైరెక్షన్లు ఇవ్వడం మానుకోవాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లతో మేయర్ ఎంత గౌరవంగా వ్యవహరిస్తారో.. కార్పొరేటర్లు కూడా అంతే గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.కౌన్సిల్ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ మధ్య మాటల యుద్ధం నడించింది. మేయర్ కుర్చీకి గౌరవాన్ని ఎలా ఆశిస్తున్నారో.. కార్పొరేటర్లకు కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని హేమ విజ్ఞప్తి చేశారు. గతంలో ఆఫ్టాల్ కార్పొరేటర్లు అని మేయర్ సంభోదించారంటూ హేమ గుర్తు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**మంచిర్యాల,నవంబర్25(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాతమంచిర్యాలలో గల టీ కన్వెన్షన్ హాల్ ఎదురుగా ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కుంబాల రాజేష్ (32) అనే వ్యక్తి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేష్ తన భార్య మౌనిక కూతురు అద్విక, కుమారుడు మణివర్షిత్ లతో కలిసి ద్విచక్రవాహనం పై లక్షెటిపేటలో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పాత మంచిర్యాలకు రాగానే ఎదురుగా వస్తున్న గుడిపేటకు చెందిన దుర్గం సంతోష్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో బలంగా ఢీ కొట్టినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో తీవ్రగాయలపాలైన రాజేష్, తన కూతురు అద్వికలను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకి తరలించి చికిత్స అందించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967